విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

శుక్రవారం 26, ఏప్రిల్ 2024 | 8 పేజీలు

సైకో జగన్‌ను ఇంటికి పంపాలి

ప్రజాగళంలో చంద్రబాబు, పవన్‌కళ్యాణ్

విశాలాంధ్ర -రైల్వేకోడూరు: రాష్ట్రాన్ని అన్ని విధాల విధ్వంసం చేసిన సైకో జగన్ ను ఇంటికి పంపాలని ప్రజాగళంలో తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చారు. గురువారం రాత్రి కోడూరు టౌన్ లో పోలీస్ స్టేషన్ సమీపంలో అంబేద్కర్ విగ్రహం ఎదుట ముక్కా రూపానందరెడ్డి అధ్వర్యంలో ఏర్పాటు చేసిన బహిరంగ మీటింగ్ లో విమర్శనాస్త్రాలు సంధించారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ పరదాలు కట్టుకుని తిరిగిన సైకో జగన్ ను ఓడించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోతే ప్రాజెక్టు కట్టలేని నీవా మూడు రాజధానులు కడతావా అని విమర్శించారు. చెత్త ముఖ్యమంత్రిని చరిత్రలో చూడలేదని ఆగ్రహ వ్యక్తం -7లో

కర్ణాటక రోడ్డు ప్రమాదం..

రామసముద్రం

యువకులు మృతి

-వార్త 3 లో

పులివెందుల అంటే నాకు ప్రాణం

- ప్రతి కష్టంలో వెన్నంటి నిలిచిన మీ రుణం తీర్చుకుంటా
- వైయస్సార్ కీర్తిని దెబ్బతీసేందుకు కుట్రలు
- పసుపు చీర కట్టినోళ్ళు వైయస్ వారసులా ..
- అవినాష్ చాలా మంచోడు- అందుకే ఎంపీ టికెట్ ఇచ్చా

-వార్త మెయిన్‌లో

నామినేషన్ దాఖలు చేసిన సీఎం జగన్

కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేయండి

ఏఐసిసి ఎన్నికల పరిశీలకులు శంకర్ విశ్వనాథన్

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి కాంగ్రెస్ నాయకులు అందరూ కృషి చేయాలని ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ఎన్నికల పరిశీలకులు శంకర్ విశ్వనాథన్ సూచించారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్లో గుంటూరు, నరసరావుపేట, బాపట్ల, ఒంగోలు, నంద్యాల, కర్నూలు, అనంతపురం, హిందూ పురం, రాజంపేట, వైయస్సార్ జిల్లా, నెల్లూరు, తిరుపతి చిత్తూరు జిల్లాలకు ఎన్నికల పరిశీలకులుగా ఉన్నానని, అందులో భాగంగా ప్రస్తుతం కడపకు రావడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ తరఫున బీఫారం పొందిన వాళ్లు అందరూ పార్టీ విజయానికి కృషి చేయాలని కోరారు. అదేవిధంగా టికెట్ రానివారందరినీ కూడా కలుపుకొని ప్రచారంలో ముందుకు పోవాలని చెప్పారు. పౌరుషాలకు నెలవు, -7లో

కూటమి విజయం..

రాజంపేటతోనే ప్రారంభం

అధికారం ఇస్తే జిల్లా కేంద్రం, వైద్య కళాశాల తీసుకొస్తాం -అన్నమయ్య డ్యాం పునర్నిర్మిస్తాం

కిరణ్ కుమార్ రెడ్డి అనుభవజ్ఞుడు, సమర్థుడు - సుగవాసి ప్రజలకు సుపరిచితుడు

పాపాల పెద్దిరెడ్డిని, అమర్ నాథ్ రెడ్డిని గద్దె దించాలి : టీడీపీ అధినేత చంద్రబాబు

అభివృద్ధి, సంక్షేమం చూసి,,

స్వచ్ఛందంగా ప్రజలు వైసీపీలో చేరుతున్నారు

డిప్యూటీ సీఎం అంజాద్ బాష -5లో

జేఈఈ మెయిన్స్ లో మెరిసిన రాయచోటి ఆణిముత్యం

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన జేఈఈ మెయిన్స్ లో రాయచోటికి చెందిన మురికినాటి సాయిదివ్యతేజ రెడ్డి రాయలసీమ లెవెల్ లో మొదటి స్థానంలో నిలిచారు. రాయచోటి మండలం చెన్నముక్క పల్లెకు చెందిన మురికినాటి శ్రీనివాసులురెడ్డి (టీచర్), సాయి ప్రసన్న దంపతుల కుమారుడు సాయిదివ్యతేజరెడ్డి ఆల్ ఇండియా లెవెల్ లో 15వ ర్యాంకు సాధించారు. 300 కు 300 మార్కులు సాధించి 100 పర్సంటైల్ సాధించారు. హైదరాబాద్ లోని ఆకాష్ జూనియర్ కాలేజీలో శిక్షణ పొందిన సాయి దివ్యతేజ రెడ్డి జేఈఈ మెయిన్స్ లో అత్యుత్తమ ప్రతిభ చాటడంతో పలువురు రాయచోటి వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

రోటరీపురంలో కాంగ్రెస్ ఇంటింటా ప్రచారం

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణ పరిధిలోని రోటరీ పురంలో గురువాకం కాంగ్రెస్పార్టీ నాయ కులు ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కడప లోక్సభ కాంగ్రెస్ అభ్యర్థిని వైఎస్ షర్మిలారెడ్డి హస్తం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఆ ప్రాంత ప్రజలను కోరారు. అలాగే తమ మామ హత్య కేసులో న్యాయం గెలవాలనేదే తమ ఉద్దేశమన్నారు. వివేకాకు న్యాయం జరగాలంటే హస్తం గుర్తుకు ఓటు వేయాలని ఆయన విజ్ఞప్తిచేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కేతిరెడ్డి తిరుపాల్రెడ్డి, గోగుల రమేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

మీ ఇంట్లో మంచి జరిగి ఉంటేనే మాకు ఓటేయండి

విశాలాంధ్ర - మైదుకూరు : చాపాడు మండలం లోని అయ్యవారిపల్లె గ్రామ పంచాయతీ పరిధిలోని ,తిమ్మా యపల్లె, రామదాసు పురం, అయ్యవారిపల్లె ,యస్.సి కాలనీ తదితర గ్రామాలలో సార్వత్రిక ఎన్నికల ప్రచారం ఇంటింటికి నిర్వహించి అభివృద్ధిని ప్రజలకు వివరించి మళ్ళీ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వేయించి వైస్సార్సీపీ ప్రభుత్వాన్ని ఆకాండ మెజారిటీతో గెలుపించాలని కోరారు. జగనన్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు కొనసాగేందుకు రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో మైదుకూరు నియోజకవర్గ వైయస్ఆర్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయనున్న శెట్టిపల్లె రఘురామిరెడ్డి మరియు కడప ఎంపీ వైయస్. అవినాష్ రెడ్డి కి ఫ్యాన్ గుర్తు పైన ఓటు వేసి ఆశీర్వదించాలని తెలిపారు. మైదుకూరు నియోజకవర్గ వై. యస్. ఆర్. సిపి సమన్వయకర్త శెట్టిపల్లి నాగిరెడ్డి ఈ కార్యక్రమంలో చాపాడు మండలంలోని ఎంపీపీ,జడ్పీటీసీ,ఉప ఎంపీపీ,మండల పరిధిలోని సర్పంచులు ఎంపిటిసిలు,మండల పరిధిలోని వై. యస్. ఆర్. సిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే

విశాలాంధ్ర-రామాపురం : రామాపురం మండలంలోని సుద్దమల్ల గ్రామంలో మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింట ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా మోహన్ రెడ్డి మాట్లాడుతూ వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పుడు నుంచి అనేక సంక్షే మ పథకాలు చేపట్టారని ప్రజలందరూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వైపే ఉన్నారని చెప్పారు జగన్మోహన్ రెడ్డి మేనిఫెస్టోలో పొందుపరచిన అంశాలన్నీ దాదాపుగా పూర్తి చేశాడని రాష్ట్రం అభి వృద్ధి పథంలో నడుస్తున్నదని చెప్పారు సంక్షేమ పథకాలు ప్రతి ఇంట చేరాయని రాబోయే ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఘన విజ యం సాధిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యుడు శ్రీకాంత్ రెడ్డి సోదరుడు సందీప్ రెడ్డి మార్కెట్ యార్డ్ చైర్మన్ విశ్వ నాథరెడ్డి. మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ జనార్ధన్ రెడ్డి. క్లాస్ వన్ కాంట్రాక్టర్ పప్పిరెడ్డి మహేశ్వర్ రెడ్డి ఇండియన్ గ్యాస్ డిస్ట్రి బ్యూటర్ సి వి సుబ్బారెడ్డ జడ్పిటిసి సభ్యుడు రమణ సూరం సుబ్బా రెడ్డి. కనపర్తి చెన్నారెడ్డి. ప్రశాంత్ రెడ్డి .పెద్ద రెడ్డి .శ్రీ శివాని స్కూల్ కరస్పాండెంట్ నాగేందర్ రెడ్డి. సుకుమార్ రెడ్డి. సర్పంచులు భూషణ్ రెడ్డి రామంజులు రఘు మునీర్ భాష. సీనియర్ నాయకులు ఆదిరెడ్డి. జాఫర్ మహబూబ్ బాషా. కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

11వ వార్డులో పుట్టా సుధాకర్ యాదవ్ ప్రచారం



విశాలాంధ్ర మైదుకూరు : మైదు కూరు మున్సిపాలిటీ 11వ వార్డులో పుట్టా సుధాకర్ యాదవ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటిని తిరుగుతూ తమ అమూల్యమైన ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఓటర్ల సమస్యలను తెలుసుకుంటూ వచ్చేది మన ప్రభుత్వమే మీ సమస్యలను అన్నింటిని పరిష్కరిస్తానని ఓటర్లకు హామీ ఇస్తూ ప్రచారం నిర్వహించారు.

ప్రపంచ మలేరియా దినోత్సవంపై ర్యాలీ

విశాలాంధ్ర-లింగాల: లింగాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గురువా రం ప్రపంచ మలేరియా దినోత్సవం పై ర్యాలీ నిర్వ హించారు. ఈ సందర్భంగా డాక్టర్ సుభాషిని మాట్లాడుతూ ఆఫ్రికా దేశాలలో మలేరియా తీవ్రత ఎక్కువగా ఉన్నందున ఆఫ్రికా మలేరియా డేగాజరుపుకునేవారన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ఈ మలేరియా దినోత్సవాన్ని ఆఫ్రికా దేశాలలో కాకుండా ప్రపంచవ్యాప్తంగా జరపాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ మే 2007లో కౌన్సిల్ సమావే శాన్ని నిర్ణయించిందని అందుకే ప్రతి సంవత్సరం ఏప్రిల్ 25న ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని జరుపుకోవాలని నిర్ణయించడం జరిగిందని తెలిపారు. మలేరియా ప్లాస్మోడియం అనే పరాన్న జీవి ద్వారా ఇన్ఫెక్ట్ అయిన ఆడ అనాఫిలిస్ అనే దోమ కుట్టడం ద్వారా వస్తుందన్నారు.ఈ దోమల ద్వారా ప్లాస్మోడియం వైవాక్స్, ప్లాస్మోడియం ఫాల్సీపారం, అనే జాతికి చెందిన రెండు రకాలు పేరసైట్స్ వలన మన ప్రాంతంలో మలేరియా నమోదు అవుతాయని తెలిపారు. పేరసైట్స్ ఉన్న ఆడ అనాఫిలిస్ దోమ కుట్టడం వలన ఏడు నుండి పది రోజుల లోపల మలేరియా జ్వరం వస్తుందని, జ్వరం వచ్చిన వెంటనే ప్రాథమి క ఆరోగ్య కేంద్రానకు వచ్చినట్లు అయితే రక్తపరీక్షలో నిర్ధారించిన ప్లాస్మోడి యం రకాన్ని బట్టి వైద్యాధికారి తగు చికిత్స అందించడం జరుగుతుంది అని డాక్టర్ సుభాషిణి అన్నారు. సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య మాట్లాడు తూ...మలేరియా నిర్ధారణ అయినవారికి ప్లాస్మోడి యం వైవాక్స్, అయితే 14 రోజులు, ప్లాస్మో డియం ఫాల్సీపారం అయితే 3 రోజులు సంబంధిత మందులు ఇవ్వడం జరుగుతుం దన్నారు. ఎవ్వరికైనా మలేరియా సోకినట్లు అయితే ఆ గ్రామములోని ప్రతి ఒక్కరికీ రక్తపరీక్షలు నిర్వహించి దోమల నివారణ కొరకు డిడిటి పచికారి చేయబడును అని సిద్దయ్య అన్నారు. సి. హెచ్. ఓ. శివరాం మాట్లాడుతూ నీరు నిల్వ ఉంచిన తొట్లు, ఇతర పాత్రలు మూసీ ఉంచాలని, ఇంటి లో ఉన్న నీటి కుళాయిల వద్ద నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని తెలిపారు. శరీరాన్ని పూర్తిగా కప్పిఉంచే దుస్తులను ధరించాలి, దోమతెరలను తప్పనిసరిగా వాడాలి అని శివరాం అన్నారు. ఈ కార్యక్రమములో పి. హెచ్.ఎన్.కుసు మ కుమారి. సూపర్ వైజర్, హషియా బేగం ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

సివిల్ సప్లయ్ బియ్యం రవాణా బాడుగలలో న్యాయం చేయాలి: ఏఐటీయూసీ

విశాలాంధ్ర-కడప రూరల్ : జిల్లా కేంద్రం నుంచి మండల యంఎల్ఎస్ పాయింట్లుకు సివిల్ సప్లై బియ్యం రవాణా చేసే లారీ బాడుగలు తగ్గించి చెల్లిస్తున్నారని న్యాయం చేయాలని గురు వారం స్థానిక సివిల్ సప్లై జిల్లా కార్యాల యంలో మేనేజర్ అర్జున్ రావుకి ఏఐటి యుసి జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రెటరీ కెసి.బాదుల్లా, సివిల్ సప్లై లారీ ఓనర్స్ అసోసియేషన్ నాయకులు చంద్రారెడ్డి,వీరన్నసర్దారం, కాజా, సుభాన్ లు వినతి పత్రం సమర్పించడం జరిగింది. సివిల్ సప్లై బియ్యం మండల కేంద్రాలకు రవాణా చేసే కాంట్రాక్టర్ రద్దు కావడంతో తాత్కాలికంగా వచ్చిన కాంట్రాక్టర్ లారీలకు లోడింగ్, అన్లోడింగ్ హమాలీ, టోల్గేట్ చార్జీలు చెల్లించకుండా,రవాణా చార్జీలు సైతం పోరుమామిళ్ల, వేంపల్లి, మైదుకూరు, ప్రొద్దు టూరు తదితర ప్రాంతాలకు గతంలో చెల్లించే కాంట్రాక్టర్ మాదిరిగా కాకుండా తగ్గించి చెల్లిస్తున్నారని తెలిపారు. తాత్కాలికంగా వచ్చిన కాంట్రాక్టర్స్ ఎంపీ అవినాష్ రెడ్డి వర్గీయులమని, మిగతా జిల్లాలలో మాదిరిగా సివిల్ సప్లై కి సెక్యూరిటీ డిపాజిట్ చెల్లించలేదని, జిల్లా జాయింట్ కలెక్టర్, సివిల్ సప్లై మేనేజరు తమకు తెలుసునని లారీ ఓనర్స్గా మీకు గిట్టుబాటు అయితే రండి లేదంటే చాలించుకోండి అని భయపెట్టే పద్ధతిలో చెబుతున్నారని తెలిపారు. గత 45 రోజులుగా సివిల్ సప్లై బియ్యం రవాణా చేసిన లారీల బాడుగలు గత కాంట్రాక్టర్ మాదిరిగా చెల్లించకపోతే లారీ ఓనర్స్ అసోసియేషన్, ఏఐటియు సి ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహిస్తామని తెలిపారు.

బడ్జెట్లో ఉపాధి హామీ పథకానికి మరిన్ని నిధులు కేటాయిస్తాం

విశాలాంధ్ర-అట్లూరు : మహాత్మా గాంధీజాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా 2024 లో ఎక్కువ నిధులు కేటాయించేందుకుకృషి చేస్తానని అందుకుగాను దేశానికి తిరిగి ఎన్డీఏ కూటమి విజయం సాధిస్తుందని తద్వారా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి నిధులు ఎక్కువగా కేటాయించేందుకు కృషి చేస్తానని ఎంపీపీ ఇంచార్జ్ పోతిరెడ్డి రెడ్డయ్య, బద్వేల్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కాకి రుషికేశవ, టిడిపి నాయకులు పొత్తపి నరసింహ అన్నారు. ఈ సందర్భంగా గురువారం అట్లూరు మండలంలోని అట్లూరు గ్రామపం చాయతీ అరుంధతి వాడ వాసులు ఉపాధి పనులు చేసే చోటుకు రెడ్డయ్య వెళ్లి దగ్గరుండి క్షుణ్ణంగా పరిశీలించి వారి భాగోగులు తెలుసు కుని పనిచేసే ప్రదేశాల్లో ఎండలు తీవ్రంగా ఉన్నందువల్లత్రాగునీరు మజ్జిగ ఇస్తున్నారా లేదా అని కనుక్కున్నారు. పనులకు ఉదయాన్నే పనులు జరిగే ప్రదేశానికి చేరుకొని 10 గంటల్లోపు పనులు ముగించుకోవాలని పనులు జరిగే ప్రదేశాల్లో ఉండేవారికి ఎంపీపీ ఇంచార్జ్ పోతిరెడ్డి రెడ్డయ్య ఆర్థికసహాయంతో మజ్జిగ ,మంచినీళ్లు అందజేశారు. మీకు రోజు మాస్టర్ వేస్తున్నారు లేదా అని మీకు వారం వారం పేమెంట్ అకౌంట్ లో పడుతున్నాయా లేద అని ఏదైనా సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే నేను సమస్యను పరిష్కరిస్తానంటూ ఉపాధి కూలీలకు భరోసా ఇచ్చారు. మే 13 జరగనున్న ఎన్నికల్లోఎన్డీఏ కూటమి అభ్యర్థి బొజ్జ రోశన్న కు కమలం గుర్తుపై అలాగే పార్లమెంట్ ఉమ్మడి అభ్యర్థి చదిపిరాల భూపేష్ రెడ్డికి సైకిల్ గుర్తుపైఎన్నికల్లో ఓట్లు వేసి గెలిపించవలసిందిగా ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో పాత అట్లూరు ఈశ్వర్ రెడ్డి, దేవర వెంకటేష్, యూత్ లీడర్ బాలకృష్ణ, మన్నూరు నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

దోమలను నిర్మూలిద్దాం.. మల్లేరియాను దూరం చేద్దాం

విశాలాంధ్ర - రామాపురం : ప్రతి శు క్రవారం డ్రైడే పాటిద్దాం దోమలను నిర్మూలిద్దాం మలేరియానుదూరం చేద్దామని మండల వైద్యాధికారి వినోద్ కుమార్ అన్నారు. ప్రపంచ మలేరియా నివారణ దినోత్సవ సందర్భంగా గురువారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మలేరియా నిర్మూలనపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దోమ కాటు వల్ల మలేరియా డెంగ్యూ లాంటి ప్రాణాంతకమైన విష జ్వరాలు వ్యాపిస్తాయని దోమలను లార్వా దశలోనే అంతం చేయాలన్నారు. అందుకోసం వారంలో ఒకరోజు డ్రైడే పాటించి దోమలను నిర్మూలిద్దమన్నారు దోమలను నివారించడం వల్ల మలేరియా నిర్మూలించవచ్చు అన్నారు. అనంతరం పిఎస్సి నుండి మూడు రోడ్ల కూడలి నుండి తహసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దివ్యశ్రీ సి హెచ్ ఓ ఎలియెదర్ పీహెచ్ఎన్ విజయ కుమారి హెల్త్ సూపర్వైజర్ ఉమామహేశ్వరి ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

సిద్దేశ్వరం ప్రాజెక్టు నిర్మాణమే శ్రీరామరక్ష

విశాలాంధ్ర-పులివెందుల: రాయలసీమలో సిద్దేశ్వరం అలుగు నిర్మాణమే రైతులకు శ్రీరామరక్ష అని సామాజిక విశ్లేషకులు సదా ఓబులరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిద్దేశ్వరం నిర్మాణం సీమ ప్రజల చిరకాల కోరిక అన్నారు. కరువు నేలపై కృష్ణాజలాలు పూర్తిస్థాయిలో ప్రవహిం చాలని సీమ రైతాంగం కోరుతోందన్నారు. పాలకుల అసమర్థ విధానాల వల్ల సీమ వెనుకబాటుతనం ఎదుర్కొంటుందన్నారు. ఒక ఏడాది వర్షాలు వస్తే మరో ఏడాది కరువు వస్తోందన్నారు. తరచూ సంబవించే కరువు కాటకాలతో సీమ రైతుల పరిస్థితి దయనీయంగా ఉందన్నారు. అదే సిద్దేశ్వరం ప్రాజెక్టు పూర్తి చేస్తే సీమ రైతులు సస్యశ్యామలంగా వివిధ రకాల పంటలు పండించుకునే అవకాశం ఉందన్నారు. ఎన్నికల నేపథ్యంలో మేనెల 3, 4 తేదీలలో ప్రచార విచ్చేస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ దృష్టి కి తీసుకు వెళ్ళాలని సీమ ప్రజలను కోరుతున్నానన్నారు. కేంద్ర ప్రభుత్వం తిరుపతి నుంచి కల్వకుర్తి జాతీయ రహదారి ని ప్రకటించింది.ఈ జాతీయ రహదారిలో భాగంగా సంగమేశ్వరం వద్ద వరమాల పథకంలో భాగంగా తీగలవంతెన నిర్మించాలని కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందన్నారు. తీగల వంతెన వద్దు సిద్దేశ్వరం కమ్ బ్రిడ్జి బ్యారేజిని నిర్మిస్తే కనీసం 60 టీఎంసీల నీటిని నిల్వ చేసుకునే అవకాశం ఉందన్నారు. తీవ్ర మైన సాగునీటి కొరత ఎదుర్కొంటున్న రాయలసీమ రైతులకు బ్రిడ్జి కమ్బ్యారేజి ద్వారా బీడు వారిన నేలలకు సాగునీరు అందుతుందని ఆయన స్పష్టంచేశారు. రాయలసీమ రైతుల కోసం కరువు నివారణ కోసం రాయలసీమలో పోటీ చేస్తున్న అన్ని పార్టీల లోక్ సభ, శాసన సభ అభ్యర్థులు పార్టీ ల కతీతంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ గారి దృష్టి కి తీసుకు వెళ్ళి సీమ రైతుల కు న్యాయం చేయాలని ఆయన విజ్ఞప్తిచేశారు.

మలేరియాపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర - కడప : ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సమావేశ మందిరం నందు మీటింగ్ నిర్వహించడం జరిగినది. ఈ మీటింగ్ నకు ముఖ్య అతిథులుగా జిల్లా ఇమ్యూని కేషన్ అధికారి డాక్టర్ ఏ. ఉమామహేశ్వర కుమార్ హాజరైనారు. ఈ సందర్భంగా మలేరియా ను నివారించడానికి తీసుకోవలసిన చర్యలు గురించి, సరైన జాగ్రత్తలు తీసుకుంటే మలేరియా తీవ్రం కాకుండా ప్రాణాపాయం లేకుండా చూసుకోవచ్చని తెలిపారు .మలేరియా నివారించుటకు గాను నీటి నిలువ ప్రాంతాలు లేకుండా చూడడం పరిసరాలు పరిశుభ్రత పాటించడం. ప్రజలు దోమతెరలు వాడేటట్లు అవగాహన కల్పించ డముతో మలేరియా నివారించ వచ్చునని తెలిపారు. దోమలు వృద్ధి చెందకుండా లార్వాదశలోనే" ఫ్రైడే డ్రైడే" కార్యక్రమం ద్వారా నీటి నిల్వలు లేకుండా చేసి దోమలను నివారించవచ్చునని తెలిపారు. జిల్లాలోని నీరు నిల్వ ఉన్న లోతట్టు ప్రాంతాలు వాడని నీటి బావులు, చెరువులు కొండలు, మొదలు వాటిని గుర్తించి దోమలు వృద్ధి చెందకుండా సంబంధిత ఎంపీడీవో ల ద్వారా గుంతలను పూడ్చే ఏర్పాటు చేయవలెనని పేర్కొన్నారు. స్కూలు పిల్లలకు మలేరియా పై పోటీలు నిర్వహించి బహుమతులు ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డిఐఓ డాక్టర్ ఏ.ఉమామహేశ్వర కుమార్, డి ఎల్ ఎ టి ఓ జిల్లా లెప్రసి ఎయిడ్స్ టీబి ఆఫీసర్ డాక్టర్ రవి బాబు, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ సునీత ,ఎం .వెంకట చంద్రా రెడ్డి, డివిజనల్ పంచాయతీ అధికారి మస్తాన్వలి, జిల్లా మలేరియా అధికారి పి. మనోరమ ,ఏఎంఓ జి. వెంకట్ రెడ్డి, కడప కార్పొరేషన్ శానిటరీ ఇన్స్పెక్టర్లు, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు, డి ఎం హెచ్ ఓ ఆఫీసులోని డెమో, ఎపిడెమిక్ సెల్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

టీడీపీతోనే అభివృద్ధి సాధ్యం

విశాలాంధ్ర -రామసముద్రం : తెలుగుదేశం పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని అభివృద్ధి సాధ్యమని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గౌని వారి విజయకుమార్ గౌడ్ సీనియర్ నాయకుడు కొండూరు నారాయణరెడ్డి తెలిపారు బుధవారం మండలంలోని కేజీ పల్లి పంచాయతీలో ఇంటింటికి మదనపల్లి నియోజకవర్గఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్ భాషకు సైకిల్ గుర్తు పైన రాజంపేట పార్లమెంట్ అభ్యర్థిగా కిరణ్ కుమార్ రెడ్డికి కమలం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు నాడు చంద్రబాబు చేసిన అభివృద్ధి పలాలను నేడు ప్రజల అనుభవిస్తున్నా రని చెప్పారు సంక్షేమం అభివృద్ధి జరగాలం టే తెలుగుదేశం ప్రభుత్వానికి సాధ్యమని చెప్పారు అడుగడుగునా ప్రజలు తెలుగు దేశం పార్టీకి బ్రహ్మరథం పడుతున్నారని చెప్పారు కార్యక్రమంలో మండల తెలుగు యువత అధ్యక్షుడు ప్రశాంత్ రెడ్డి గౌని వారి శ్రీనివాస్ గౌడ్ సుధాకర్ స్థానిక రాజేష్ కృష్ణంరాజు యాదవ్ శివ శంకర్ వనగానపల్లి గ్రామానికి చెందిన రవి నరసింహనాయుడు ఎంబిడి చెందిన శ్రీనివాసులు ఎంఆర్పిఎస్ నాయకులు గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ అభ్యర్థుల విజయానికి సహకరించండి

విశాలాంధ్ర-యర్రగుంట్ల : పురపాలిక పరిధిలోని 14వ వార్డులో కౌన్సిలర్ జంషిద్ ఆధ్వర్యంలో గురువారం వైసీపీ ఎన్నికల ప్రచారం నిర్వహించింది. కార్యక్రమంలో ప్రస్తుత ఎమ్మెల్యే సతీమణి, ఎమ్మెల్యే అభ్యర్థి డా.సుధీర్‌రెడ్డి సతీమణి క్రాంతి ప్రియారెడ్డి పార్టీ శ్రేణులతో కలిసి ప్రతి గడప వద్దకు వెళ్లారు. ఈ సందర్భంగా ఆమె జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో సుధీర్‌రెడ్డిని ఎమ్మెల్యేగా, అవినాష్‌రెడ్డిని ఎంపీగా మరోమారు గెలిపించేందుకు అండగా నిలవాలని కోరారు. ప్రస్తుత ప్రభుత్వ హయాంలో మేలు జరిగిందని భావిస్తే అభ్యర్థుల విజయానికి సహకరించాలని ఆమె కోరారు.

ప్రమాద బీమా పాలసీని సద్వినియోగం చేసుకోండి

చీఫ్ పోస్ట్ మాస్టర్ జనరల్ ప్రకాష్

విశాలాంధ్ర -మదనపల్లి: ఆంధ్రప్రదేశ్ లోని పోస్టల్ శాఖ ఆధ్వర్యంలో నూతనంగా ప్రమాద బీ మా పాలసీని ప్రవేశపెట్టినట్లు చీఫ్ పోస్ట్మాస్టర్ జనరల్ ప్రకాష్ తెలిపారు. ప్రజలు ఈ అవకాశా న్ని సద్విని యోగం చేసుకోవాలని ఆయన కోరారు. మదనపల్లె ప్రధాన పోస్ట్ తపాలా కార్యాలయం పరిధిలోని బసినికొండ బ్రాంచ్ కార్యాల యాన్ని గురువారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పోస్టల్ శాఖ ఆధ్వ ర్యంలో యాక్సిడెంట్ ప్రమాద బీమా ప్రవేశపెట్టినట్లు తెలిపారు. రూ. 520 రూపాయల చెల్లిస్తే రూ. 10 లక్షల వరకు, రూ. 320 రూపాయల చెల్లిస్తే రూ. 5 లక్షల వరకు పోస్టల్ బీమా వర్తిస్తుందన్నారు. యాక్సిడెంట్లు బీమా తీసుకున్న పాలసీదారులు ప్రమాదవశాత్తు మరణిం చిన, లేదా శాశ్విత అంగవైక ల్యం పొందిన పూర్తి పాలసీ డబ్బులు చెల్లిస్తామన్నారు. అలాగే యాక్సి డెంట్ పాలసీ తీసుకున్న పాలసీదారులకు మరిన్ని మెరుగైన సౌకర్యాలు పోస్టల్ శాఖ కల్పించినట్లు వివరించారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వి నియోగం చేసుకొని సమీప పోస్టల్ కార్యాలయాల్లో పాలసీల ను పొందవచ్చు అన్నారు. సందర్భంగా బసినికొండ బ్రాంచ్ కార్యాలయంలో గత ఏడాది 1100 నూతన అకౌంట్లు ఓపెన్ కావడంతో బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ కె.నాగలతను చీఫ్ పోస్ట్ మాస్టర్ జనరల్ ప్రకాష్ ప్రశంశించారు. బసినికొండ పోస్ట్ ఆఫీస్ బ్రాంచ్ కార్యాలయంలో 2500 అకౌంట్లకు పైగా రన్నింగ్ లో ఉండటం పై ఆయన బీపీఎం ను అభినందించారు. ఆర్పిఎల్ఐ అకౌంట్లను మరింత పెంచాలని బిపిఎం కు సూచించారు. ఆయన వెంట సి ఇ పి టి మేనేజర్ శర్వనన్, చిత్తూరు, మదనపల్లె పోస్టల్ అసిస్టెంట్ సూపరెంటెంట్ నీలిమ, గణపతి, సిబ్బంది అమర్నాథ్ తదితరులు పాల్గొన్నారు.

పలు కుటుంబాల్లో టీడీపీలో చేరిక

విశాలాంధ్ర-రామాపురం: మండలం లోని చిట్లూ రు పంచాయతీ పాలన్న గారి పల్లెకు చెందిన వైసీపీ పార్టీ ముఖ్య నాయకుడు ఉమ్మడి జిల్లా వైసిపి ప్రధాన కార్యదర్శి రాచపల్లి ధర్మారెడ్డి, డీలర్ రమేష్ . మాలపల్లి కి చెందిన వార్డ్ నెంబర్ రాములమ్మ వారి అనుచరుల ఆధ్వర్యంలో దాదాపు100 కుటుంబాలు వైఎస్ఆర్పిపి పార్టీ నుంచి తెలుగుదేశం పార్టీ లోకి గురువారం రాయచోటి ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సమక్షంలో టిడిపి పార్టీలో చేరారు.తెలుగుదేశం పార్టీ చేరిన వారిలో కడప ఉమ్మడి జిల్లా వైఎస్ఆర్పిపి ప్రధాన కార్యదర్శి రాచపల్లి ధర్మారెడ్డి రాజంపేట రెడ్డిగాపూర్ అన్వర్ కాసిం కాసు, సర్దార్ షాన్ భాష మరో కొంతమంది చెందిన డీలర్ రమేష్ వార్డ్నెంబర్ రాములమ్మ మరో కుటుం బాలు వారిని తెలుగుదేశం పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా రాం పసాదిరెడ్డి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రాచపల్లి ధర్మారెడ్డి స్వగృహంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పేర్కొన్నారు సార్వత్రిక ఎన్నికల్లో రాయచోటి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా మం డిపల్లి రాంప్రసాద్ రెడ్డిని ఉమ్మడి బిజెపి రాజంపేట ఎంపీ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డిని ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలి పించాలని ఆయన వారిని అభ్యసిం చారు. ఈ కార్య క్రమంలో నాగ సుబ్బా రెడ్డి. గాజుల కాదర్ భాష. సర్వారెడ్డి. మధన మోహన్ రెడ్డి. రాచపల్లి సాయి కుమార్ రెడ్డి. సురేంద్ర నాథ్ రెడ్డి. దేవదర్శన్ రెడ్డి. చిన్న కృష్ణారెడ్డి . యోగాంజ నేయరెడ్డి జయరామిరెడ్డి. ప్రభాకర్. రామకృష్ణగౌడ్. వలి. కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు 5వ తరగతి విద్యార్థులకు కౌన్సెలింగ్

విశాలాంధ్ర-పులివెందుల: అన్నమయ్య రామాపురం డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో శు క్రవారం 5వ తరగతి పూర్తి చేసి ప్రవేశ పరీక్ష రాసిన విద్యార్థులకు కౌన్సెలింగ్ ఏర్పాటు చేయనున్నట్లు ప్రిన్సిపల్ చిట్టిబాబు తెలిపారు. ఆయన మాట్లాడుతూ గురుకుల పాఠశాలకు సంబంధించి ప్రవేశపరీక్షలు రాసి ఇంకా సీట్లు పొందని విద్యార్థుల ప్రవేశం కోసం ఈ ప్రక్రియ చేపట్టామన్నారు. ఉదయం 9గంటకు రామాపురం అంబేద్కర్ గురుకుల పాఠశాలకు విద్యా ర్థులు చేరుకోవాల్సి ఉందన్నారు. ఎంపికైన విద్యార్థుల కు ఇతర ప్రాంతాలల్లో సీట్లు కేటాయిస్తామన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

గుండెపోటుతో ఉపాధి కూలి మృతి

విశాలాంధ్ర - మైదుకూరు : మైదుకూరు మండలం గంజికుంట గ్రామపంచాయతీ లెక్కల వారి పల్లె గ్రామంలో ఉపాధి కూలీ అస్వస్థకు గురై ఈరోజు ఉదయం 7.20 గుండెపోటుతో పని ప్రదేశములో చనిపోవడం జరిగినది. వర్క్ ఐడి 11060 ఉపాధి కూలి పేరు గవ్వల పెద్ద బాలుడు వయస్సు సుమారుగా 62 సంవత్సరాలు జాబ్ కార్డు నెంబర్ 70247 ఏపీవో ఈసీ టెక్నికల్ అసిస్టెంట్ మరియు ఫీల్డ్ అసిస్టెంట్స్ చని పోయిన వ్యక్తి కుటుంబ సభ్యులను పరామ ర్శించడం జరిగినది.తరువాత ఎంపీడీవో మరియు పథక సంచాలకులు జిల్లా నీటి యాజమాన్య సంస్థ కడప వారికి తగు సమాచార నిమిత్తం తెలియజేయడమైనది.

కర్ణాటక రోడ్డు ప్రమాదం రామసముద్రం యువకులు మృతి

విశాలాంధ్ర -రామసముద్రం: కర్ణాటక రాజ ధాని బెంగళూరులో బుధవారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలానికి చెందిన ముగ్గురు యువకులు దుర్మరణం చెందినట్లు వారికుటుంబ సభ్యులు తెలిపారు వివరాలు ఇలా ఉన్నాయి మండలంలోని రాగి మాకుల పల్లి పంచాయతీ పేద రాజు పల్లి గ్రామానికి చెందిన భాస్కర్ కుమారుడు లోకేష్ (21) అలాగే ఏలవ నెల్లూరు పంచాయతీ గజ్జి గంగసపల్లికి చెందిన రామన్న కుమారుడు బాలు (20) అలాగే చౌక్కాడ్లపల్లి పంచాయతీ కనగాని గ్రామానికి చెందిన అమరనారాయణ కుమారుడు శశి (20) ఉద్యోగాన్వేషణలో గడచిన వారం రోజుల నుండి బెంగళూరులో ఉన్నారు బెంగళూరు లోని మారతల్లి రైల్వే బ్రిడ్జి వద్ద ప్రమాదవశాత్తు ముగ్గురు దుర్మర ణం చెందారు అయితే పూర్తి విషయాలు పోలీసుల విచారణలో తేలాల్సి ఉంది స్థానిక మారతల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు మూడు కుటుంబాలలో ముగ్గురు యువకులు మృతి చెందడంతో వారి కుటుంబాలలో తీవ్ర విషాదయ చాయలు అరుముకున్నాయి.

ఇండియా కూటమే రాష్ట్రానికి ప్రత్యామ్నాయం

మల్లెల పవన్ కుమార్ రెడ్డిని గెలిపించి అభివృద్ధికి సహకరించాలి- ప్రచారంలో ఇండియా కూటమి నేతలు



విశాలాంధ్ర -మదనపల్లి : మదనపల్లి నియోజకవర్గం ఇండియా కూటమి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లెల పవన్ కుమార్ రెడ్డి గురువారం నామినేషన్ కార్యక్రమం టిప్పు సుల్తాన్ గ్రౌండ్ నుండి కాంగ్రెస్, సిపిఐ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని అట్టహాసంగా ప్రదర్శనలు నిర్వహించి నామినేషన్ వేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి మల్లెల పవన్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ సిపిఐ నాయకులు రెడ్డి సాహెబ్,మురళి మాట్లాడుతూ దశాబ్ద కాలంగా రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు ు ఐదు సంవత్సరాలు, జగన్మోహన్ రెడ్డి ఐదు సంవత్సరాలు పరిపాలన చేసినప్పటికీ,పది సంవత్సరా ల్లో మదనపల్లి ఏమాత్రం అభివృద్ధికి నోచుకోలేదని, గొప్ప చరిత్ర కలిగిన మదనపల్లిని జిల్లా చేయడంలో వైసీపీ శ్రేణులు పూర్తిగా విఫలమైనారని,కడప నుండి రాయచోటి మదనపల్లి మీదుగా బెంగళూరుకు రైల్వే లైను యూపీఏ ప్రభుత్వంలో రాజశేఖర్ రెడ్డి గారు ప్రారంభిస్తే టిడిపి,వైసిపి లు ఈ పది సంవత్సరాలలో ఏమాత్రం చేయకపోగా జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ఏకంగా అలైన్మెంట్ పూర్తిగా మార్చారన్నారు. హంద్రీనీవా పనులు ఏమాత్రం చేయలేదని, హంద్రీనీవా నీరుని అటు తంబళ్లపల్లెకు ఇటు పుంగనూరుకి తీసుకెళ్తున్నారే తప్ప మదనపల్లి చిప్పిలి సమ్మర్ స్టోరేజ్ కి ఒక్క చుక్క నీరు కూడా ఇవ్వలేదన్నారు. మదనపల్లి పైన వైసిపి ప్రభుత్వానికి ఎందు ఇంత చిన్నచూపు అన్నారు. వైసిపి టిడిపిలు రెండు ముస్లింల పైన చవితి ప్రేమను చూపిస్తున్నారని, వీరికి ముస్లింల పైన అంత ప్రేమ ఉంటే ఎన్ ఆర్ సి,సి ఏ ఏ కి,త్రిపుల్ తలాక్,370 ఆర్టికల్,వ్యవసాయ బిల్లులకు పార్లమెంటులో మద్దతు తెలుపుతూ, ఎన్నికలల్లో మాత్రం ముస్లింల పైన చవితి ప్రేమను చూపిస్తున్నా రని అన్నారు. టిడిపి వైసిపిల అవకాశవాద రాజకీయాలు గమనించాలను ముస్లిం సోదరులు గమనించాలని అన్నారు. మదనపల్లి నియోజకవర్గ అభివృద్ధి ఇండియా కూటం అభ్యర్థి మల్లెల పవన్ కుమార్ రెడ్డితోనే సాధ్యమవుతుందని పవన్ కుమార్ రెడ్డిని గెలిపించుకోవాల్సిన బాధ్యత నియోజకవర్గ ప్రజల పైన ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్,సిపిఐ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

నిరాడంబరంగా గాలి చంద్ర నామినేషన్

విశాలాంధ్ర - కమలాపురం : ఇండియా కూటమి భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పార్టీ కమలాపురం ఎమ్మెల్యే అభ్యర్థిగా గాలి చంద్ర నిరాడంబరంగా రెండవ నామినేషన్ దాఖలు చేశారు. గురువారం సిపిఐ పార్టీ కార్యాలయం నుండి ప్రారంభమైన నగరంలోని నిరాడంబరంగా తాసిల్దార్ కార్యాలయం చేరుకొని ఎన్నికల రిటర్నింగ్ అధికారి జాయింట్ కలెక్టర్ గణేష్ కుమార్ అధికారికి నామినేషన్ పత్రాలు దాఖల చేశాను చేయడం జరిగింది. కమలాపురం ఏరియా కార్యదర్శి చంద్రశేఖర్, గంగా సురేష్ పాల్గొన్నారు.

డిగ్రీ పీజీ కళాశాలకు స్వయం ప్రతిపత్తి హోదా

విశాలాంధ్ర - కమలాపురం : స్థానిక సీఎస్ఎస్ఆర్ అండ్ ఎస్ఆర్ ఆర్ఎం కళాశాల కళాశాలలో గురువారం ఆ కళాశాల కరస్పాండెంట్ సివి రాజగోపాల్ రెడ్డి అధ్యక్షతన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ కళాశాల కరస్పాండెంట్ మాట్లాడుతూ యోగి వేమన విశ్వవిద్యాలయానికి అనుబంధంగా ఉన్న సీఎస్ఎస్ఆర్ అండ్ ఎస్ఆర్ఆర్ఎం డిగ్రీ పీజీ కళాశాల స్వయంప్రతిపత్తి హోదా కల్పించడం జరిగిందన్నారు అటానమస్ కాలేజీలపై స్టాండింగ్ కమిటీ చేసిన సిఫార్సును కమిషన్ ఈనెల 16వ తేదీన జరిగిన సమావేశంలో ఆమోదపరచా రన్నారు. ఆంధ్రప్రదేశ్ యూజీసీ నిబంధన ప్రకారం అటా నమస్ స్టేటస్ మరియు మెయింటె నెన్స్ స్టాండర్డ్స్ అటాన మస్ కాలేజీగా స్వయం ప్రతిపత్తి హోదా మంజూరు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది డా.పల్లాక్రిష్ణ , జి.వినోద్ తదితరులు పాల్గొన్నారు.

జనసందోహం మధ్య రాచమల్లు ప్రచారం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: దొరసానిపల్లె గ్రామంలో యువ నాయకులు పాతకోట బలరాంరెడ్డి ఆధ్వర్యంలో అశేష జనవాహిని మధ్య వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాచమల్లు ప్రసాద్ రెడ్డి రెండవ రోజు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గురువారం దొరసానిపల్లె చావిడి వద్ద నుండి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న రాచమల్లుకు పాతకోట బలరాం రెడ్డి, అరవ మునీవర, వైసీపీ నాయకులు పెద్దఎత్తున స్వాగతం పలికారు. ఎన్నికల ప్రచారం లో భాగంగా దొరసానిపల్లె గ్రామంలో ఇంటింటా తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించి మే 13న జరిగే ఎన్నికలలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి గెలిపించాలని అభ్యర్థించారు.

వైసీపీ అభ్యర్థి నరేన్ రామానుజన్ రెడ్డి నామినేషన్ దాఖలు

విశాలాంధ్ర - కమలాపురం : గురువారం వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే పి రవి రెడ్డి తనయుడు రామానుజన్ రెడ్డి నామినేషన్ సందర్భంగా వైఎస్ఆర్సిపి పార్టీ ఆధ్వర్యంలో యువత ఆధ్వర్యంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి జాయింట్ కలెక్టర్ గణేష్ కుమార్ కు రెండవ సెట్ నామినేషన్ పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నరన్ మాట్లాడు తూ నియోజకవర్గం లో ఫ్యాను గుర్తుపై కడప పార్లమెంట్ అభ్యర్థి అవినాష్ రెడ్డి కమలాపురం ఎమ్మెల్యే అభ్యర్థి పి. రవి రెడ్డి ఫ్యాన్ గుర్తుపైన ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

కూటమి శ్రేణుల్లో జోష్ !

ఉప్పెనలా పోటెత్తిన జనం

ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ప్రసంగం

కార్యకర్తల్లో నూతనోత్తేజం నింపిన ఆది, భూపేష్

విశాలాంధ్ర-యర్రగుంట్ల : జమ్మలమడుగు అసెంబ్లీ నియోజకవర్గ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి చదిపిరాళ్ల ఆదినారాయణరెడ్డి నామినేషన్ కార్యక్రమ నేపథ్యంలో గురువారం నియోజకవర్గ కేంద్రంలో కూటమి పార్టీల ఆధ్వర్యంలో ర్యాలీ, సభ జరిగింది. ఎక్కడ చూసినా జనం..ఎటువైపు చూసినా జనం..పసుపు, తెలుపు, కాషాయం జెండాలతో రంగుల హరివిల్లు..! నింగినంటే నినాదాలతో హోరెత్తిన నామినేషన్ ఉత్సవం..జై ఆది..జై భూపేష్ అని దిక్కులు పిక్కటిల్లేలా నినాదాలు..కార్యకర్తల్లో నూతనోత్సాహం..విజయోత్సవ ర్యాలీలా మేళతాళాలు..డప్పు వాయిద్యాలు.. ఆనందోత్సాహాల మధ్య ముగిసిన ఆది నామినేషన్ ప్రక్రియ జాతరను తలపించిన జమ్మలమడుగు పురవీధులు..గంగమ్మ దేవాలయం, పాతబస్టాండు- పంజాముల మోటు, పెద్దపసుపుల మోటు, మూడు రోడ్లు, నారాపుర వేంకటేశ్వర స్వామి ఆలయం మీదుగా ర్యాలీ కొనసాగి సాయిరాం థియేటర్ సమీపంలో సభ జరిగింది. కార్యక్రమానికి అనంతపురం జిల్లా ధర్మవరం అసెంబ్లీ నియోజకవర్గ కూటమి అభ్యర్థి వై.సత్యకుమార్‌తో పాటు దేవగుడి సోదరులు, వారసులు నియోజకవర్గ వ్యాప్తంగా కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. నామినేషన్ ఉత్సవ కార్యక్రమాలు సక్సెస్ కావడంతో కూటమి పార్టీల శ్రేణుల్లో ఆనందోత్సాహం కనిపిస్తోంది. శ్రేణుల నుంచి వచ్చిన స్పందన కొత్త ఉత్సాహాన్ని నింపుతోంది. ఇదే దూకుడుతో ప్రచారంలోకి మరింత ఉధృతంగా వెళ్లాలని కూటమి నాయకత్వం భావిస్తోంది. ప్రత్యర్థి పసిగట్టలేని వ్యూహాలతో ఫుల్ జోష్‌లో ఉంది. ఒక్కసారిగా జూలు విదిల్చి ముందుకు సాగుతోంది. సభలో కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి చదిపిరాళ్ల ఆదినారాయణరెడ్డి,కడప ఎంపీ కూటమి అభ్యర్థి చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డిల ప్రసంగం ఆద్యంతం ప్రజలను ఉర్రూతలూగించింది. ఎన్నికల కురుక్షేత్రంలో విజయ మే లక్ష్యంగా అడుగులు వేస్తు న్నారు. సభలో వైసీపీ విధానాలను నేతలు తూర్పారాబట్టారు. ఉక్కు పరిశ్రమ నిర్మాణంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అలసత్వాన్ని, నిరుద్యోగ యువతను మోసగించిన వైనాన్ని వివరించారు. అంచనాలకు మించి జనం తరలిరావడంతో రెట్టింపైన ఉత్సాహంతో నేతలు ప్రసంగించారు. కార్యక్రమం సక్సెస్ కావడంతో కూటమి శ్రేణుల్లో ఆనందం వెల్లివిరుస్తోంది. ఆది, భూపేష్ ప్రసంగంలో మాటల తూటాలు పేలడంతో కార్యకర్తలు పెద్ద ఎత్తున హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. స్థానిక ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డిపై వ్యంగ్యాస్త్రాలు సంధించి సభికులను ఉత్తేజపరిచారు. ప్రసంగాలు ఆద్యంతం వైసీపీ పాలకులపై విరుచుకుపడడం కనిపించింది. సభకు పెద్ద సంఖ్యలో మహిళలు కూడా హాజరుకావడం గమనార్హం. ఆది, భూపేష్‌లతో కరచాలనం చేసేందుకు టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు పోటీలు పడ్డారు. నేతలు అందరినీ పేరుపేరున ఆప్యాయంగా పలకరించారు. వక్తలు తమ ప్రసంగాల్లో ఆది, భూపేష్ విజయం తథ్యమని చెప్పిన ప్రతిసారి కూటమి పార్టీల శ్రేణుల నుండి పెద్ద ఎత్తున స్పందన లభించింది.

ఐఐటి, జేఈఈ మెయిన్స్-2024 ఫలితాల్లో మెరిసిన బీరం విద్యార్థులు

విశాలాంధ్ర - చెన్నూరు : జేఈఈ మెయిన్స్- 2024 ఫలితాల్లో బీరం జూనియర్ కళాశాల విద్యార్థులు అరుదైన రికార్డులను సొంతం చేసుకున్నారు. విడుదలైన జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో విజయఢంకా మోగించి 99 పర్సంటైల్ కి పైగా ఏడుగురు విద్యార్థులు సాధించడమే కాకుండా 72 శాతం మంది ఉత్తీర్ణత సాధించారు. మా బీరం విద్యా కుసుమాలైన వి సాత్విక- 99.62 పి. లక్ష్మీ గణేష్ -99.53 సి. విష్ణువర్ధన్ -99.46 జి. నాగ దత్తేశ్వర కుమార్ - 99.32కె. లవన్ కుమార్ - 99.23 పి. కేదార్నాథ్ - 99.13 కె.సుమంత్ రెడ్డి -99.12 పర్సంటైల్ తో ఆల్ ఇండియా స్థాయిలో బీరం శ్రీధర్ రెడ్డి కళాశాల కీర్తి పతాకాన్ని ఎగురవేశారు. ఈ విజయోత్సాహంలో కరస్పాండెంట్ సుబ్బారెడ్డి, చైర్ పర్సన్ సరస్వతమ్మ గార్లు మాట్లాడుతూ కళాశాల స్థాపించిన అతి తక్కువ కాలంలోనే మొదటి బ్యాచ్ తోనే ర్యాంకులు సాధించడమే కాకుండా, రెండవ బ్యాచ్ లో కూడా ర్యాంకులు సాధించి భవిష్యత్తులో కూడా ఇలా ర్యాంకుల పరంపర కొనసాగుతుందని తమ ఆశాభావాన్ని వ్యక్తం చేసి విద్యార్థులను,అధ్యాపకులను అభినందించారు. మరియు బీరం కళాశాల డైరెక్టర్ స్వాతి శ్రీకాంత్ గారు మాట్లాడుతూ ర్యాంకులు సాధించిన విద్యార్థులు జేఈఈ అడ్వాన్స్ లో ప్రతిష్ఠాత్మకమైన ఎన్ఐటి, ఐఐటీలో సీట్లు సాధిస్తారని, బీరం కళాశాల ఐఐటి, నీట్ ర్యాంకులకు బ్రాండ్ గా మారిందని తమ హర్షాన్ని వ్యక్తం చేశారు. మరియు బీరం కళాశాల అత్యున్నతమైన విద్యా ప్రమాణాలు అందరికీ అందుబాటులో ఉండే విధంగా ఇప్పుడు మన కడప నగరంలో కూడా బ్రాంచ్ ను స్థాపించామని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగపర చుకొని వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని తెలిపారు. మరియు విద్యార్థులను అభినందించారు.

కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ శ్వేతా మరియు కళా శాల ప్రిన్సిపాల్ హేమచందర్ మాట్లాడుతూ తమ విద్యా ర్థులు ఇటువంటి అత్యున్నత విజయాలు సాధించడానికి మా విద్యాసంస్థల్లో అవలంబిస్తున్నటువంటి ఒక నిర్దిష్ట ప్రణాళిక ప్రకారం హై స్కూల్ స్థాయి నుండే ఐఐటి, నీట్ వంటి పోటీ పరీక్షలకు ముందస్తు స్థాయిలో విద్యార్థులను సన్నద్ధం చేస్తున్నామని దాని కారణంగానే ఇంత గొప్ప ఉన్నత ర్యాంకులు సాధించగలుగుతున్నామని వారు తెలిపారు.

మలేరియాపై ర్యాలీ

విశాలాంధ్ర-యర్రగుంట్ల : ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని గురువారం ఎర్రగుంట్ల పట్టణంలో ర్యాలీ జరిగింది. దోమల వృద్ధిని అరికట్టాలని మలేరియా బారిన పడకుండా కాపాడుకోవాలని ఈ సందర్భంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశా రు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామకృష్ణ, శానిటరీ ఇన్‌స్పెక్టర్ మధుకుమా ర్, అర్బన్ వైద్యులు శ్రీనాథ్‌రెడ్డి, పీహెచ్‌సీ సూపర్‌వైజర్ ఓబులేసుతో పాటు వైద్య ఆరోగ్య శాఖ, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, శానిటరీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారంలో ఎమ్మెల్యే తనయుడు

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండలంలోని టి.చౌదరవారిపల్లె, గొడ్లవీడులో సర్పంచులు పెద్దిరెడ్డి, చిన్న ఓబుల్‌రెడ్డి, బసిరెడ్డి చెన్నకృష్ణా రెడ్డిల ఆధ్వర్యంలో మైదుకూరు ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి తనయుడు శెట్టిపల్లె అశోక్‌కుమార్ రెడ్డి బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా రఘురామిరెడ్డిని, ఎంపీగా వైఎస్ అవినాష్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డికి ఓటు వేసి గెలిపిస్తే ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు వస్తాయని అన్నారు. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను 98శాతం నెరవేర్చిన ఘనత తమ ప్రభుత్వానిదే అని, కులమతాలకు, పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు అమలుచేయడం జరిగిందని, మీకు మీ కుటుంబానికి మేలు జరిగి ఉంటేనే తమ ప్రభుత్వాన్ని ఆదరించా లని చెప్పిన ఏకైక ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మఠం జడ్పీటీసీ సభ్యులు రామగోవిందారెడ్డి, ఎంపీపీ వీరనారాయణ రెడ్డి, వైకాపా మండల అధ్యక్షుడు మేకల రత్నకుమార్ యాదవ్, సోమిరెడ్డిపల్లె సహకార బ్యాంక్ చైర్మెన్ నేలటూరు సుబ్బారెడ్డి, విశ్వబ్రాహ్మణ సంఘం కార్పొరేషన్ డైరెక్టర్ గొడ్లవీటి సుబ్రమణ్యం, వైకాపా మండల కన్వీనర్ రాజానాయుడు, మన్యం శంకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాలు విడుదల

విశాలాంధ్ర -ప్రొద్దుటూరు: పట్టణంలోని స్థానిక అనిబిసెంట్ మున్సిపల్ హైస్కూల్ ఆవరణంలో ఆల్ ఆఫ్ యూ దివ్యాంగుల సేవా సొసైటీ గౌరవాధ్యక్షులు వై.చలపతి రావు, వీహెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు అన్నం చిన్న సుబ్బయ్యయాదవ్‌లు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 'వికలాంగ్ చలో కడప' కడప ఉమ్మడి జిల్లా పార్లమెంటరీ విహెచ్‌పిఎస్ రాజకీయ సదస్సు మే 2వ తేదిన టిటిడి కళ్యాణమండపంలో జరుగుతుందని ఈ సదస్సుకు వికలాంగులు అందరూ హాజరు కావాలని కోరారు. టిడిపి, బిజెపి, జనసేన కూటమి ఇప్పటికే దివ్యాంగులకు పెన్షన్ పెంపు రూ.6000 హామీ ఇవ్వడం జరిగిందని, అధికార పార్టీ ఇంతవరకు దివ్యాంగుల పెన్షన్ పెంపు గురించి, దివ్యాంగులకు కరెంట్ మీటర్ ఇచ్చి 200యూనిట్ల వరకు ఉచితంగా కరెంట్, సదరం సర్టిఫికెట్ కలిగిన దివ్యాంగులు అందరికి ప్రత్యేకంగా 35కేజీల బియ్యం కార్డు, వయస్సు, విద్యార్హతతో సంబంధం లేకుండా దివ్యాంగులందరికి పెట్రోల్ వాహనాలు, దివ్యాంగుల హక్కుల చట్టం 2016 ఇతర హమీల మీద గురించి మేనిఫెస్టోలో పొందుపరచలేదని అన్నారు. సమస్యలను గుర్తించి వారి మేనిఫెస్టోలో దివ్యాంగులకు ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఎస్వి సుబ్బారావు, బి.ఓబయ్య, ఎంఆర్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు మానుకింద వెంకటేష్ మాదిగ, యాడికి రమేష్ మాదిగ, ఖాదర్‌బాషా, రఫీద్, బదిరుల సంఘం రవి పాల్గొని కరపత్రాలను విడుదల చేశారు.

సీఎం జగన్ సమక్షంలో వైసీపీలో చేరిన చిత్తూరు జిల్లా టీడీపీ నాయకులు

విశాలాంధ్ర-పులివెందుల: ముఖ్యమంత్రి జగన్ సమక్షంలో గురువారం చిత్తూరు జిల్లాకు చెందిన పలవురు టీడీపీ నాయకులు వైసీపీలో చేరారు. పులివెందుల పర్యటన విచ్చేసిన జగన్ నామినేషన్ అనంతరం జగన్ నివాసంలో చిత్తూరు జిల్లాకు చెందిన మాజీ మంత్రి అమర్‌నాథరెడ్డి, (టీడీపీ) సోదరుడు శ్రీనాథ్‌రెడి దంపతులు వైసీపీ కండువాకప్పుకున్నారు. గత ఎన్నికలల్లో పుంగనూరు నియోజకవర్గం నుంచి రామ చంద్రారెడ్డిపై టీడీపీ తరుపున శ్రీనాథ్‌రెడ్డి సతీమణి అనీషారెడ్డి పోటీచేశారు. వీరిలో పాటు వైఎస్సార్ జిల్లా కమలాపురం మాజీ ఎమ్మెల్యే వీరశివారెడ్డి కూడా వైసీపీలో చేరారు. వీరి చేరికతో ఆయా నియోజకవర్గాలల్లో వైసీపీకి మరింత బలం పెరిగినట్లు ఆ పార్టీ వర్గీయులు వెల్లడించారు.

పుత్తా చైతన్య రెడ్డి నామినేషన్ దాఖలు

విశాలాంధ్ర - కమలాపురం : ఎన్డీఏ కూటమి కమలాపురం అసెంబ్లీ టిడిపి అభ్యర్థి పుత్తా చైతన్య రెడ్డి నామినేషన్ ర్యాలీ గురువారం జన ప్రభంజనం గా కొనసాగింది. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి పెద్ద ఎత్తున ర్యాలీతో ఎన్నికల అధికారి కార్యాలయం సమీపం వరకు తెలుగుదేశం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి కడప పార్లమెంట్ అభ్యర్థి భూపేష్‌రెడ్డి కమలాపురం ఎమ్మెల్యే అభ్యర్థి పుత్తా చైతన్య రెడ్డిలు పెద్ద ఎత్తున నాయకులకు కార్యకర్తలు అభిమానులు ర్యాలీ లో సంఘీభావం తెలిపారు. అంతకుముందే వారు విలేకరులతో మాట్లాడుతూ టిడిపి విజయానికి మరో 20 రోజులు గడువు ఉందని తెలిపారు. ప్రజాబలం ముందు ఎమ్మెల్యే ఎన్నికల్లో నిలువలేరని ఆయన మూడో స్థానానికి చేరుకుంటారని తెలిపారు. అనంతరం పుత్తా చైతన్య రెడ్డి స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి జాయింట్ కలెక్టర్ గణేష్ కుమార్ కు తన నామినేషన్ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఫ్యాను గుర్తుకు ఓటెయ్యండి -అభివృద్ధికి పట్టం కట్టండి

- ఎన్నికల ప్రచారంలో శ్రీకాంత్ రెడ్డి

విశాలాంధ్ర-రాయచోటి: చిన్నమండెం మండలంలోని దిగువ గొట్టివీడు, వండాడి గ్రామంలో జెడ్ పి మాజీ వైస్ చైర్మన్ దేవనాథ రెడ్డి తో కలసి గురువారం ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి ఇంటింటి ఎన్నికల ప్రచారం చేశారు. సంక్షేమ పాలనకు చిరునామా సీఎం జగన్ అని ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. దిగువగొట్టి వీడు గ్రామంలోని జంగంపల్లె, దళితవాడ, ముండ్లవారిపల్లె, అబ్బిక్క గారిపల్లె, గుట్టక్రింద కురవపల్లె, రామా పురం, దిన్నెమీదపల్లె, ఎగువ బలిజపల్లె,దిగువ బలిజ పల్లె, దిగువ గొట్టివీడు కస్పా, హరిజనవాడ, కమ్మపల్లె ,వండాడి గ్రామంలోమార్గానిపల్లి, ఎర్రగట్లవాండ్ల పల్లి,వందాడి,తొట్టికాడ కురవపల్లి,కాయల వాండ్ల పల్లి,ఉప్పర పల్లి,తూర్పుపల్లి, కదిరివాండ్ల పల్లి, సాయినగర్, హరిజన వాడ లలో శ్రీకాంత్ రెడ్డి ,దేవనాథ రెడ్డి లు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రజలకు మరింత సంక్షేమం, అభివృద్ధి ఫలాలు అందాలంటే ఫ్యాను గుర్తుకు ఓట్లు వేయ్యాలని వారు అభ్యర్థించారు. ఈ కార్యక్రమం లో సింగల్ విండో అధ్యక్షుడు గోవర్ధన్ రెడ్డి, సర్పంచ్ లు ముసల్ రెడ్డి, కళ్ళు వెంకటరమణ, సీనియర్ నాయకులు రంగారెడ్డి, బాబు రెడ్డి, భూషణ్ రెడ్డి,ఎంపీటీసీ నరసయ్య స్వామి, వైస్ఎంపిపి ఎజాస్ అలీ ఖాన్, పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమం చూసి..

స్వచ్ఛందంగా ప్రజలు వైసీపీలో చేరుతున్నారు: అంజాద్ బాష

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం చూసి ప్రజలు స్వచ్ఛందంగా పార్టీలో చేరుతున్నారని గురువారం కడప నగరం లోని 39వ డివిజన్ మోచంపేటకు చెందిన ఇస్మాయిల్, ఖాదర్ భాష ఇస్మాయిల్ ,చాన్ భాష ,రషీద్ భాష, అన్సర్, హుస్సేన్ సాబ్, రియాజ్,సిరాజ్ రియాజ్ యూనివర్సల్,మరియు 50 కుటుంబ టిడిపి నుండి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని. కడప అసెంబ్లీ అభ్యర్థి ఎస్ బి అంజాద్ భాష అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా ముఖ్యమంత్రి మాట ఇచ్చినట్టు ప్రతి సంక్షేమము అభివృద్ధి రెండు సమపాలంగా పరిపాలించాలని తెలిపారు. జిల్లాలో గతంలో ముఖ్యమంత్రిగా పనిచేసిన వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో అభివృద్ధి జరిగింది ప్రస్తుత ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పరి పరిపాలనలో కడప నగరం అభివృద్ధి జరిగిందని తెలిపారు గతంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా మా నాయకుడు జగన్మోహన్ రెడ్డి అభివృద్ధి సంక్షేమం చేసి చూపించాలని తెలిపారు అందుకే ప్రజలు స్వచ్ఛందంగా పార్టీలో చేరుతున్నారని తెలిపారు. అనంతరం పార్టీలో చేరిన వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు. ఈ చేరిక కార్యక్రమం లో స్థానిక కార్పొరేటర్ కమల్ భాష, రామ్మోహన్ రెడ్డి, జయ చంద్రారెడ్డి, మాస్టర్ అహ్మద్,సలీం సాహెబ్, పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారంలో జోరు పెంచిన వైసీపీ

విశాలాంధ్ర - సుండుపల్లె :వైస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజంపేట నియోజకవర్గ నాయకులు యర్రపురెడ్డి అజయ్ రెడ్డి,జిల్లా ఉప అధ్యక్షులు అజంత రాణి,యర్రపురెడ్డి ఆనంద్ రెడ్డి లు ఎన్నికల ప్రచారంలో భాగంగా గురు వారం సుండుపల్లి గ్రామ పంచాయతీ లోని దూది మాదిగపల్లెలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మీ అమూల్యమైన ఓటును ఫ్యాను గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి ఆకపేట అమర్నాథ్ రెడ్డిని మరియు ఎంపీ అభ్యర్థి పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించి జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని కోరారు.

జెఈఈలో సత్తా చాటిన రేజెన్సీ నలంద విద్యార్థి

విశాలాంధ్ర-రాజంపేట : జేఈఈ లో రాజంపేట రీజెన్సీ నలంద విద్యార్థి 95 శాతం మార్కులు సాధించి సత్తా చాటినట్లు కళాశాల సీఈఓ విజయ్ చందు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తమ కళాశాల విద్యార్థి మూరి ఈశ్వర్ ఈ ఘనత సాధించడం పట్ల కళాశాల చైర్మన్ డాక్టర్ జి ఎన్ నాయుడు ప్రిన్సిపల్ సుబ్బరాయుడు మరియు అధ్యాపక బృందాన్ని అభినందించినట్లు తెలియజేశారు. రానున్న రోజుల్లో కూడా రీజెన్సీ నలందలో ఇదే స్ఫూర్తితో విద్యార్థులకు అత్యుత్తమ విద్యా బోధన అందిస్తామన్నారు.

శ్రీ సీతారాముల విగ్రహ ప్రతిష్ట

విశాలాంధ్ర - సుండుపల్లె : మండలంలోని దూది మాదిగ పల్లెలో శ్రీ సీతారామాలయంలో విగ్రహ ప్రతిష్టకు గ్రామ ప్రజల ఆహ్వానం మేరకు రాజంపేట నియోజకవర్గ నాయకులు యర్రపురెడ్డి అజయ్ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు అజంత రాణి,యర్రపురెడ్డి ఆనంద రెడ్డి, హాజరై భక్తిశ్రద్ధలతో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికి టపాసులు పేలుస్తూ పూలు చల్లుతూ ఆలయం దగ్గరికి సాధారంగా ఆహ్వానించారు,స్వామివారికి పూజలుచేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు,అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

ఇంటింటా ప్రచారంలో పుట్టా

విశాలాంధ్ర మైదుకూరు : చాపాడు మండలం రాజువారి పేట నందు ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి టిడిపి మినీ మేనిఫెస్టోలోని పథకాలను వివరిస్తున్న మైదుకూరు నియోజకవర్గం ఎన్డీఏ కూటమి అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ ఎన్నికల ప్రచారంలో భాగం గా ఇంటింటిని తిరుగు తూ తమ అమూల్యమైన రెండు ఓట్లు టిడిపి సైకిల్ గుర్తుకురా వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.

విద్యార్థులకు మలేరియాపై అవగాహన

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రపంచ మలేరియా దినం సంధర్భంగా పట్టణంలోని సాయికుటీర్ రోడ్డులో గల లేపాక్షి డిగ్రీ కళాశాల నందు విధ్యార్థులకు మలేరియాపై అవగాహణ కల్పించారు. ఈ సమావేశంలో డాక్టర్ బి.శివప్రసాద్ రెడ్డి మాటాల్డఉతూ దోమ వళ్ల వచ్చు వ్యాధులు మలేరియా, డెంగ్యు, చికెన్ గున్యా, బోధకాలు వంటి వ్యాధులు వస్తాయని తెలిపారు. అలాగే దోమలు పుట్టకుండా చేద్దాం-దోమలు కుట్టకుండా చూద్దాం అని తెలిపారు. మలేరియా అనాఫిలస్ దోమకాటు ద్వారా వ్యాపిస్తుందని తెలిపారు. డాక్టర్ హిమబిందు మాట్లాడుతూ దోమలు వృద్ధి చెందే ప్రదేశాలను గుర్తించి నీరు నిల్వ ఉండే ప్రదేశాలు కొబ్బరిబోండాలు, కూలర్లు, రోళ్లు, పాతటైర్లను పరిశీలించాలని అన్నారు. అనంతరం వీధులలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ రామచంద్రారెడ్డి, ఎస్ఐఆర్డి సొసైటీ అధ్యక్షులు ఎంవీ సుబ్బారెడ్డి, హెల్త్ సెక్రటరీలు, ఆశాలు, పాల్గొన్నారు.

పడకేసిన పారిశుధ్యం

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : పోరుమామిళ్ల పంచాయతీలో పారిశుధ్యం పడకేసింది. పంచాయతీ అధికారులు నిర్లక్ష్యంగా ఉండడంతో ఎక్కడ చెత్త అక్కడే నిల్వ ఉండిపోయింది. పందుల స్వైర విహారం ఎక్కువైంది. ఫలితంగా దుర్గంధం వెదజల్లుతుంది. పోరుమామిళ్ల పంచాయతీ పరిధిలోని కొత్త వీధిలో బెస్త వీధికి వెళ్లే దారిలో పంచాయతీ అధికారులు ఏర్పాటు చేసిన కుప్ప తొట్టి వద్ద చెత్తాచెదారం ఎక్కువ కావడంతో పందులు చేరి పరిసరాలను అపవిశుభ్రం చేస్తున్నాయి. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు స్పందించి ఆ చెత్తాచెదాలను తొలగించి అంటు రోగాలు ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలి.

ఉపాధి హామీ పనులను కల్పించండి

విశాలాంధ్ర- రామాపురం : జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా పేద ప్రజలకు పనులు కల్పించాలని సంకల్పముతో కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని అమ్ములు పరిచింది ఇందుకు భిన్నంగా అన్నమయ్య జిల్లా. రామాపురం మండలం. కసిడి గారి పల్లి పంచాయతీ వడ్డేపల్లి గ్రామ ప్రజలు రౌతు వెంకటయ్య. గంగరాజు. ఆదినారాయణ. రమేష్. సుబ్బమ్మ. సరస్వతి. మహేశ్వరి. సాయమ్మ. చిన్నమ్మ. లక్ష్మీదేవి. మమత. వెంకటసుబ్బమ్మ. లక్ష్మీదేవి. అంజనమ్మ .శశి రేఖ. చిట్టెమ్మ. దేవి. సుబ్బమ్మ .లక్ష్మీదేవి. వెంకటసుబ్బమ్మ. అంజనమ్మ. లక్ష్మీదేవి. మరో కొంతమంది గురువారం తమకు పనులు కల్పించాలని స్థానిక ఎంపీడీవో ఏపీవోలకు ఫిర్యాదు చేశారు. రామాపురం మండలం కసిరెడ్డి గారి పల్లి గ్రామ సచివాలయం ఎదుట పనులు కల్పించాలని కూలీలు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ తమ తమ గ్రామంలో చాలా మంది కూలి పనులు చేసుకుని జీవిస్తున్న మని అన్నారు. బయట ప్రాంతాలకు పోవాలన్నా పనులు లేక ఇంటి వద్దనే ఉండవలసిన పరిస్థితి ఏర్పడిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటి వద్దఎలాంటి వ్యవసాయ పనులు కూలి పనులు లేక ఇతర గ్రామాలకు వలసలు వెళ్ళవలసి పరిస్థితి వచ్చిందని వారన్నారు పంటలు తాము గత రెండు వారాల క్రితం డకోట పనులను చేయడం కోసం గ్రామం నుంచి పురుషులు మహిళలు 25 మందికి కలిపి పనులు కల్పించారని ఈ డకోట గుంత పూర్తి చేస్తే రూ 32.వేలు డబ్బులు వస్తుందని ఉపాధి సిబ్బంది చెప్పడంతో ఈ పని పూర్తి అయ్యాక రూ 22.వేలు బిల్లులు మాత్రం కూలీలకు వచ్చిందని తమకు ఒక్కొక్కరికి రూ 130-00, రూపాయలు చొప్పున రోజు కూలి పడిందని వారు తెలిపారు. ఎందుకు మాకు కూలీ తగ్గించారని ఉపాధి సిబ్బందిని అడగగా ఆ పనిలో రూ 22.వేలు రూపాయలు డబ్బు అంతే ఉందని ఇంకా మేము చేయలేమని చెప్పినట్లు కూలీలు చెప్పారు. మా గ్రామా కూలీలకు మాత్రం ఫీల్డ్ అసిస్టెంట్ పనులు చౌడు భూముల్లో. రాళ్ళల్లో గుట్టల్లో గట్టిగా ఉండే స్థలాలలో పనులు చూపిస్తున్నారని. మిగిలిన కూలీలకు మాత్రము వాళ్లకు నచ్చినట్లు పనులు కనిపిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రోజు మాదిరిగానే గురువారం ఉపాధి పనికి 25 మంది వెళ్లగా అక్కడ గట్టి నేల. చౌ డు భూమి. రాళ్లల్లో డకోట పని పెట్టారని. ఈ పని గడ్డపారులు దిగడం లేదని చాలా కష్టంగా ఉందని పని మార్చ మని కూలీలు అడగగా లొకేషన్ లో ఉన్న పని మాత్రం చేయాలి లేకుంటే మీ దిక్కు వున్న చోట చెప్పుకోండి ఫీల్డ్ అసిస్టెంట్ అన్నట్లు విలేకరులకు కూలీలు వివరించారు. ఈ విషయం పై ఏపీవో సురేంద్ర నాథ్ రెడ్డిని ఎంపీడీవో ప్రభాకర్ ను విలేకరులు వివరణ కోరగా పనులు కావాల్సిన వారికి పనులు కల్పిస్తామని అని చెప్పారు. అనంతరం ఎంపీడీవో ప్రభాకర్ ను వివరణ కోరగా కూలీలు పనులు కావాలని అడిగిన వెంటనే అనుకూలంగా ఉండే చోట కూలీలకు పనులు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు సూచించామని చెప్పారు.

టీడీపీలోకి ఊపందుకున్న వైసీపీ నేతల చేరికలు

విశాలాంధ్ర- పీలేరు: ఎన్నికలు దగ్గర పడేకొద్దీ ప్రధాన తెలుగుదేశం పార్టీలో చేరికలు ఊపందుకున్నాయి. ఈ నేపథ్యంలో టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి సమక్షంలో కలకడ మండలం కోన గ్రామానికి చెందిన వైసిపి నాయకులు టీడీపీలో చేరారు. చెంగల శివశంకర్, చెంగల రామకృష్ణలు టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి మాటలాడుతు టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. పీలేరు నియోజకవర్గం సంక్షేమంతో పాటు అభివృద్ధి జరగాలంటే టీడీపీలో చేరి కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

చింతల నామినేషన్‌కు తరలిన ముస్లిం మైనారిటీలు

విశాలాంధ్ర-పీలేరు:పీలేరులో జరిగే ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి నామినేషన్ కు జేపీసీ సభ్యులు హనీఫ్ (లెజెండ్) ఆధ్వర్యంలో కలికిరి నుంచి సుమారు 7 వాహనాల్లో హనీఫ్ యూత్ వైస్సార్సీపీ నాయకులు,ముస్లిం మైనారిటీ నాయకులు అధిక సంఖ్యలో బయలుదేరారు. ఈ సందర్భంగా హనీఫ్ మాట్లాడుతు ఎంపీగా పెద్దిరెడ్డి వెంకట మిద్దున్ రెడ్డిని, పీలేరు ఎమ్మెల్యేగా చింతల రామచంద్రా రెడ్డిని గెలిపించుకుంటామని తెలిపారు.

పేదలకు సేవ చేయడంలో నిరంతరం కృషి - షఫీవుల్లా

విశాలాంధ్ర- పీలేరు: పట్టణంలోని మల్లెల వీధి అక్సామసీదు సందు మహబూబ్ స్టోన్ క్రషర్ ఓనర్ షేక్ షఫీవుల్లా ఆధ్వర్యంలో ప్రముఖ వైద్యులు డా: మస్తాన్‌చే చిన్న పిల్లలకు ఉచిత ఖత్నా కార్య క్రమం చేపట్టారు.ఈ కార్యక్రమానికి పీలేరు మండలం పలు గ్రామాలు నలు మూలల నుండి రెండు వందల మంది ముస్లిం పిల్లలకు ఖత్నా నిర్వహించారు.అనంతరం ఖత్నా చేసిన పిల్లలకు తగిన మందులు,గోధుమ పిండి, నెయ్యి,బెల్లం, రాగి, పిండి లాంటి పుష్టి కరమైన నిత్యావసర వస్తువులు అందించారు.పలు సేవా కార్యక్రమాలకు ముందుండి నడిపిస్తూ అందరి మన్ననలుపొందిన షఫీవుల్లా పేదలకు మరిన్ని సహాయ సహకారాలుతన వంతు అందించడానికి కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో ముత్తువల్లి గడి బాష అల్లావుద్దీన్, అమానుల్లా, అత్తార్ బోడేషా,గాంధీ, చిరంజీవి ఇర్షాద్, బుజ్జు,అల్లా భకష్,బత్తి అన్వర్ పాల్గొన్నారు.

138వ మేడే విజయవంతం చేయండి :యం.సాంబశివ

విశాలాంధ్ర-మదనపల్లి :మే 1వ తేదీన జరుగనున్న ప్రపంచ కార్మిక దినోత్సవం 138వ మేడేను అన్నమయ్య జిల్లా అంతటా ఏఐటీయూసీ ఆధ్వర్యంలో విజయవంతం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి యం.సాంబశివ కోరారు.గురువారం స్థానిక ఎన్జీయు టివిరెడ్డి భవన్‌లో ఏఐటీయూసీ మదనపల్లి పట్టణ సమితి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సాంబశివ మాట్లాడుతూ పరిశ్రమల్లో,కార్ఖానాల్లో పనిచేస్తున్న కార్మిక వర్గానికి పని గంటలు లేకుండా,కనీస సౌకర్యాలు లేకుండా శ్రమకు తగ్గ ఫలితం లేకుండా యాజమానులు కార్మికుల దగ్గర వెట్టిచాకిరి చేయించుకుంటున్నారని పని గంటలు 10,12,24 కాకుండా 8 గంటల పనిదినాలు కావాలని శ్రమకు తగ్గ వేతనాలు ఇవ్వాలని 1886 మే 1 న అమెరికాలోని చికాగో నగరంలో హే మార్కెట్ వద్ద పెద్ద ఎత్తున కార్మిక వర్గం పోరాటం ప్రాణ త్యాగాలు చేసిన పలితంగా 8 గంటల పనిదినాలు సంపాదించుకున్నారని తెలిపారు.తరువాత కార్మిక వర్గం పోరాటాల ఫలితంగా అనేక కార్మిక చట్టాలు సంపాదించుకున్నారని తెలిపారు.నాటి నుంచి నేటి వరకు కార్మికుల సమస్యలు పరిష్కారానికి,కనీస వేతనాలు, పిఏఫ్,ఈయస్ఐ సాధనకోసం సమరశీల పోరాటాలు ఏఐటీయూసీ నిర్వహిస్తున్నదని తెలిపారు.కానీ నేడు అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం గత పదేళ్లుగా కార్మిక వర్గం సంపాదించుకున్న చట్టాలను రద్దు చేసి కార్పొరేట్ల ప్రయోజనాల కోసం పార్లమెంటులో చట్టాలు మార్పు చేస్తూ కార్మిక శ్రమను దోచుకుంటున్నారని వారు విమర్శించారు.కార్మిక హక్కులు కావరాస్తూ కార్మికోద్యమాలను పోలీసులు చేత అనిచివేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చూస్తున్నాయని కార్మిక,ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్న ప్రభుత్వాలకు వ్యతిరేకంగా , ప్రజాస్వామ్యం, రాజ్యాంగ పరిరక్షణ కోసం కార్మిక వర్గం ఐక్యంగా ఉద్యమిద్దాం అన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తోపు కృష్ణప్ప, ఏఐటీయూసీ జిల్లా ఆఫీస్ బేరర్ దేవా ఏఐటీయూసీ మదనపల్లి నియోజకవర్గ అధ్యక్షుడు రెడ్డప్ప, ఏఐటీయూసీ మదనపల్లి పట్టణ కార్యదర్శి తిరుమల, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు సంజీవ, వాసు,ప్రసాద్, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు మురళి, మునిస్వామి నాయక్, చలపతి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సూపర్ సిక్స్ తోనే ఏపీ ప్రజలకు న్యాయం

టీడీపీ, బీజేపీ, జనసేన ముమ్మర ప్రచారం

విశాలాంధ్ర-మదనపల్లి : నియోజకవర్గం నిమ్మనపల్లి మండలం తవళం పంచాయితీలో తెలుగుదేశం, జనసేన బిజెపి అభ్యర్థుల ఉమ్మడి ప్రచారం నిర్వహించారు. మదనపల్లి టీడీపీ అభ్యర్థి షాజహాన్ భాష, రాజంపేట పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డికి మద్దతుగా టీడీపీ, జనసేన కార్యకర్తలు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్జే వెంకటేష్ మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాలు ప్రజల్లోకి బాగా దూసుకెళ్లాయన్నారు. సూపర్ సిక్స్ సూపర్ గా సక్సెస్ అయిందని తెలిపారు. గతంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా కిలో ఒక రూపాయికి పేదలకు బియ్యం పంపిణీ చేసేదని కరోనా సమయంలో కేంద్రం పేద ప్రజలను ఆదుకోవాలని ఉద్దేశంతో నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా తెల్ల రేషన్ కార్డుదారులకు ఉచితంగా బియ్యం సరఫరా చేసేది మొదలుపెట్టిందన్నారు. మోడీ తిరిగి దానిని అదేవిధంగా కొనసాగిస్తున్నారని తెలిపారు. కేంద్రం ఇస్తుందన్న సాకుతో రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న బియ్యం కోటాను రద్దు చేసుకుందని విమర్శించారు. ఈ విధంగా పేద ప్రజలను జగన్మోహన్ రెడ్డి మోసం చేస్తున్నారన్నారు. ఇప్పుడు కేవలం కేంద్ర ప్రభుత్వం మోడీ ఇచ్చే బియ్యమే ప్రజలకు శరణ్యమయ్యాయని పేర్కొన్నారు పనికి ఉపాధి హామీ పథకం గత ప్రభుత్వంలో బాగా అమలు చేశారని ఇప్పుడు దానిని నిర్వీర్యం చేశారన్నారు. దాని వలన వ్యవసాయ కార్మికులు పనులు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ ప్రభుత్వం సంక్షేమ పథకాల మీదనే దృష్టి పెట్టి అభివృద్ధి పథకాలను పేద ప్రజలకు దూరం చేసిందని సకాలంలో కరెంట్ కూడా ఇవ్వకుండా రైతులను ఇబ్బంది పెడుతోందని కరెంట్ ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో తెలియక రైతులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు. సక్రమంగా కరెంట్ రావాలంటే చంద్రబాబుతోనే సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ అధ్యక్షులు రాజన్న, సర్పంచ్ రెడ్డప్ప, మాజీ సర్పంచులు రమణ, రఫీ, లక్ష్మన్న జగదీష్ శ్రీపతి, రామకృష్ణ శ్రీనివాస్ రెడ్డి చిన్న రాయుడు పాల్గొన్నారు.

అట్టహాసంగా చింతల రామచంద్ర రెడ్డి నామినేషన్ దాఖలు

విశాలాంధ్ర-పీలేరు :వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున ముచ్చటగా మూడోసారి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా చింతల రామచంద్రారెడ్డి నామినేషన్ దాఖలు చేశారు.తొలుత స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపం నుంచి పీలేరు నియోజకవర్గం లోని ఆరు మండలాలకు చెందిన వైసిపి శ్రేణులు నాయకులు కార్యకర్తలు, పెద్దిరెడ్డి కుటుంబ అభిమానులు చింతల అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ర్యాలీగా నిర్వహించిన అనంతరం ఎన్నికల అధికారికి తమ నామినేషన్ పత్రాన్ని దాఖలు చేశారు.

మద్యం బాటీలు స్వాధీనం- మహిళా అరెస్ట్

విశాలాంధ్ర-పీలేరు : పీలేరు స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ సీఐ శ్యాంప్రసాద్ ఆధ్వర్యంలో ఎస్ఐ లక్ష్మీ నరసయ్య సిబ్బంది విస్తృతంగా దాడులు నిర్వహించారు. పీలేరు నియోజకవర్గం కె.వి పల్లి మండలం గర్నిమిట్టలో అతి రహస్యంగా బెల్టు షాపు నిర్వహిస్తున్న రమాదేవి వద్ద తనిఖీ చేశారు. అక్కడ సుమారు 54 మద్యం బాటిల్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అనంతరం ఆమెను అరెస్ట్ చేసి రిమాండ్కు పంపామని తెలిపారు.

వైసీపీ నుంచి టిడిపిలో చేరిక

విశాలాంధ్ర-మదనపల్లి: నియోజకవర్గం నిమ్మనపల్లి మండలంలోని చల్లావారిపల్లిలో బిజెపి జనసేన పార్టీల ఉమ్మడి అభ్యర్థుల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వైసీపీ కార్యకర్తలు ఆకుల వెంకటరమణ బక్షుల్ బేక్ సింగల్ విండో డైరెక్టర్ ఆదెన్న తదితరులు వైసీపీ పార్టీకి రాజీనామా చేసి తెలుగుదేశం పార్టీలో చేరారు. గ్రామ కమిటీ అధ్యక్షుడు రమణ వారికి కండువా కప్పి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో రాజంపేట పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి ఆర్జే వెంకటేష్ ప్రసంగించారు. తెలుగుదేశం పార్టీ మాత్రమే అన్ని సామాజిక వర్గాలకు న్యాయం చేయగలుగుతుందన్నారు.గతంలో చంద్రబాబు నాయుడు బలిజలకు ఐదు పర్సెంట్ రిజర్వేషన్ కల్పిస్తే జగన్మోహన్ రెడ్డి దానిని తీసివేశారన్నారు. రాయలసీమలో 52 నియోజకవర్గాలలో బలిజ కులస్తులు ఉన్నారని ఒక్క అసెంబ్లీ సీట్లు కూడా బలిజలకు కేటాయించలేదన్నారు. పవన్ కళ్యాణ్ జనసేన పార్టీ పెట్టినందున ప్రభుత్వం కాపులందరినీ శత్రువులుగా చూస్తుందన్నారు. అదేవిధంగా ముస్లిం మైనారిటీలను ఓటు బ్యాంకుగా వాడుకుంటుందని దుల్హన్ పథకం కింద నాలుగు సంవత్సరాలు మైనారిటీ పేద పిల్లలకు వివాహాలకు చివరి సంవత్సరంలో ప్రవేశపెట్టి దానికి కూడా పది పాస్ అయ్యుంటేనే అర్హత అని చెప్పి నిబంధనలు విధించారన్నారు. తెలుగుదేశం పార్టీ వస్తే తిరిగి ఈ పథకాలన్నిటినీ ప్రవేశపెడతారని తెలిపారు. మదనపల్లెలో షాది మహల్ పూర్తి చేయడంలో వైసిపి ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. 15 సంవత్సరాలుగా మదనపల్లిలో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే లేనందువలన షాది మహల్ నిర్మాణం పూర్తి చేయలేకపోయారన్నారు. వచ్చే ఎన్నికలలో మదనపల్లి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి షాజహాన్ భాషాను సైకిల్ గుర్తు మీద అదేవిధంగా ఎంపీకి కిరణ్ కుమార్ రెడ్డికి కమలం గుర్తు మీద ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ అధ్యక్షులు రాజన్న మాజీ సర్పంచ్ రమణ మాజీ సర్పంచ్ రఫీ రెడ్డన్న తవలం సర్పంచ్ రెడ్డప్ప హాస్పిటల్ కమిటీ మాజీ చైర్మన్ శ్రీపతి చిన్న రాయుడు జయన్న జొన్న చంద్ర టెలిఫోన్ రెడ్డప్ప మాజీ ఎంపీపీ రామకృష్ణ మరియు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

ఎన్నికల సాధారణ పరిశీలకులుగాకవిత యస్. మన్నికేరి

విశాలాంధ్ర- పీలేరు :ఎన్నికల సాధారణ పరిశీలకులుగాకవిత యస్. మన్నికేరి,పీలేరు ఎన్నికల కార్యాలయంలో పరిశీలించారు. 163 - పీలేరు శాసన సభ నియోజక వర్గానికి సంబంధించి సాధారణ పరిశీలకులుగా నియమించబడిన కవిత యస్. మన్నికేరి, ఐఏఎస్ గురువారం రిటర్నింగ్ అధికారి, పీలేరు వారి కార్యాలయానికి వచ్చి నామినేషన్ ప్రక్రియను పరిశీలించారు. అనంతరం మార్కెట్ యార్డ్ ఎన్నికల బూత్ ల ప్రక్రియను పరిశీలించారు.

21, 50 డివిజన్‌లలో మాధవి ప్రచారం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కడప నగరంలోని 21, 50 వ డివిజన్ లోని బలవికాస్ స్కూల్, బచ్చుంపల్లె హరిజనవాడ నుండి ఎన్నికల ప్రచారం, టీడీపీ సంక్షేమ పథకాల గురించి ,కడప టీడీపీ ఇంచార్జి ఆర్.మాధవి గడప గడపకు వెళ్లి ప్రజలకు వివరించడం జరిగింది. కడప మార్పు కావాలం టే తెలుగుదేశం ప్రభుత్వం రావాలని కోరారు. సైకిల్ గుర్తు పై ఓటు వేసి చంద్రబాబు ని ముఖ్యమంత్రి చేసుకోవాలని కోరారు.అనంతరం నగరంలో పలు రామా లాయాలలో చిన్నిచౌక్, మొడమిద్దపల్లి, శంకరాపురం, యర్రముక్కపల్లి, ము త్తసుపల్లి ల దేవాలాయాలలో పూజలు చేసి అన్నప్రసాధాలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గోవర్ధన్ రెడ్డి,బాబు, శివశంకర్ రెడ్డి,చక్రధర్,చంద్ర ,రాజ,నవీన్ తదితర ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాగళం బహిరంగ సభలో రెపరెపలాడిన ఎమ్మార్పీఎస్ జెండాలు

విశాలాంధ్ర -రాజంపేట: తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్, బిజెపి పార్లమెంట్ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం రాజంపేటలో సంయుక్తంగా నిర్వహించిన ప్రజాగళం బహిరంగ సభ విజయవంతమైం ది. ఈ బహిరంగ సభలో ఎమ్మార్పీఎస్ జెండాలు రెపరెపలాడాయి. ముందుగా జాతీయ అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎంఎస్పి జిల్లా అధ్యక్షుడు మంద శివయ్య, వెంకటేష్ ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలోని జిఎంసి కళ్యాణ మండపం నుండి పాత బస్టాండ్ మీదుగా సభా స్థలం ప్రాంగణానికి భారీ ర్యాలీని నిర్వహించి ఎన్డీఏ గెలుపు మాదిగల గెలుపు అనే నినాదంతో కూటమికి సంపూర్ణ మద్దతు తెలిపారు. అనంతరం సభ ప్రాంగణంలో ఎన్డీఏ కూటమి గెలిపే మాదిగల గెలుపు అనే నినాదాలు మారుమోగాయి. ఇటువంటి నేపథ్యంలో బహిరంగ సభలో చంద్రబాబు నాయుడు మాట్లాడుతుండగా ఒక్కసారిగా జెండాలు పైకి లేవడంతో అధినేత చంద్రబాబు నాయుడు ఎమ్మార్పీఎస్ తమ్ముళ్ళు, నా బంగారు తమ్ముళ్లు అంటూ జెండాలు కిందికి దింపాలని అభ్యర్థించారు. అధినేత సూచన మేరకు వెంటనే ఎమ్మార్పీఎస్ జెండాలు కిందికి దింపి గౌరవాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో వెలగచర్ల శివయ్య, జిల్లా నాయకులు మందా రవి, చెవుమూరి వెంకటేష్, మంద శివయ్య పాల్గొన్నారు.

రాజంపేట అభివృద్ధి వైసిపితోనే సాధ్యం

విశాలాంధ్ర -రాజంపేట: రాజంపేట అభివృద్ధి వైసి పి ప్రభుత్వం తోనే సాధ్యమవుతుందని వైయస్సార్సీపి రాష్ట్ర సం యుక్త కార్యదర్శి, ఏపీఐఐసీ డైరెక్టర్ తంబెళ్ల వేణుగోపాల్ రెడ్డి అన్నారు. గురువారం పట్టణ కేంద్రంలోని నూనెవారి పల్లి రోడ్డులో ఉన్నటువంటి ఆకే పాటి భవనంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ గత టిడిపి ప్రభుత్వ హయాంలో ఎంత మాత్రం అభివృద్ధి చేశారని ప్రశ్నించారు. టిడిపి నేతలు శవ రాజకీయాలు మానుకోవా లన్నారు. రాజంపేట పట్టణంలో జరిగిన ప్రజా గళం బహిరంగ సభకు పట్టుమని 3వేలు మంది కూడా రాలేదని ఎద్దేవా చేశారు. ఆ జనాన్ని చూసి చంద్రబాబు మురిసిపోవ దం హస్యాస్పదమన్నారు. రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వానికి ప్రజలు పట్టం కట్టడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. రాజంపేటను జిల్లా కేంద్రం చేయడానికి, మెడికల్ కాలేజీ తీసుకురా వడానికి పార్లమెంట్ అభ్యర్థి మిథున్ రెడ్డి, అసెంబ్లీ అభ్యర్థి ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి అహర్నిశలు కృషి చేయడం జరు గుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాపినేని విశ్వనాథరెడ్డి, దాసరి పెంచలయ్య, భాస్కర్ రాజు పాల్గొన్నారు.

భారీ జనసమీకరణతో సత్తా చాటుకున్న ముక్కా రూపానందరెడ్డి

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : నియోజకవర్గ అసెంబ్లీ కేంద్రం రైల్వేకోడూరు పోలీస్ స్టేషన్ సమీపంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహం వద్ద జాతీయ రహదా రిపై జరిగిన రోడ్ షో బహిరంగ సభ విజయవంతం అయింది.బహిరంగ సభకు భారీ జనసమీకరణ చేసిన తెలుగుదేశంపార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ముక్కారూపానం దరెడ్డి తన సత్తా చాటుకున్నారు. తన నియోజకవర్గంలో ఆయన ప్రతిష్టాత్మకంగా తీసుకుని జనసమీకరణ కోసం వారం రోజుల పాటు అహర్నిశలు శ్రమించి ఏర్పాట్లు చేశారు.ముక్కా రూపానందరెడ్డి అనుచర వర్గం కూడ శ్రమించారు.సబా ప్రాంగణం జనంతో నిండిపోయింది. చుట్టు ప్రక్కల జనం కిక్కిరిసి పోయి కనిపించారు. రూపానందరెడి వేదిక పైకి చేరుకున్నప్పుడు ఆయన రెండు చేతులు జోడించి నమస్కారం చేసినప్పుడు జనం నుంచి మంచి స్పందన వచ్చింది.తన ప్రసంగానికి జనాల నుండి అనూహ్య స్పందన రావడం బహిరంగ సభ విజయవంతం కావడంతో రూపానందరెడ్డి ఉల్లా సంగా కనిపించారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ సభ సక్సెస్ కావడంతో అ పార్టీ వర్గాలలో ఆనందోత్సాహాలు వ్యక్తం అవుతున్నాయి. రహదారికి ఇరువైపులా ఉన్న ఇండ్లపైనా, రహదారుల వెంబడి ఉన్న జనాలు ఆసక్తిగా చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ ప్రసంగం విన్నారు. అనుకున్నది సాధించారని చంద్రబాబునాయుడు ముక్కా రూపానందరెడ్డి భుజం తట్టి అభినందించారు.అరాచక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పై చంద్రబాబునాయుడు, పవన్ కళ్యాణ్ విమర్శలు చేయడంతో పెద్ద ఎత్తున చప్పట్లతో ఉత్సాహాన్ని వ్యక్తం చేశారు.ముక్కా రూపానందరెడ్డి సతీమణి వరలక్ష్మి, తనయుడు సాయివికాస్ రెడ్డి సతీమణి శిరిష రెడ్డి, అనుచరులు అబిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనూహ్య సంఖ్యలో హాజరైన జనాలను అదుపు చేయడం సాధ్యం కాలేదు.

రితీష్ రెడ్డి సమక్షంలో పలువురు టిడిపిలో చేరిక

విశాలాంధ్ర-అట్లూరు : మండలంలోని కామ సముద్రం గ్రామానికి చెందిన శేషారెడ్డి మీనాక్షి రెడ్డి మద్దిక తిరుపాల్ రెడ్డి రెడ్డి, మాచునూరు సుధీర్ రెడ్డి తదితరులు సుమారు 70 కుటుంబాలు వారి అనుచర వర్గంగురువారం బద్వేల్ మాజీ శాసనసభ్యులు విజయమ్మ, వారి తనయుడు యువ నాయకుడు తెలుగుదేశం పార్టీ బద్వేల్ ఇంచార్జ్ రితీష్ రెడ్డి, ఉమ్మడి నియోజకవర్గ అభ్యర్థి బొజ్జ రోశన్న, సమక్షంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ప్రముఖ రైల్వే కాంట్రాక్టర్ సూర్యనారాయ ణ రెడ్డి, క్రియాశీల నాయకులు అరవ శ్రీనివాసులు రెడ్డి, ఎంపీ ఇంచార్జ్ పోతిరెడ్డి రెడ్డయ్య, సీనియర్ నాయకులు నందగోపాల్ రెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు అమర్నాథ్ రెడ్డి, పార్టీ అధ్యక్షుడు మల్లికార్జునరెడ్డి, రెండా చంద్రశేఖర్ రెడ్డి, నవీన్ కుమార్ రెడ్డి, లక్ష్మిరెడ్డి, నరసింహారెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇండియా అభ్యర్థి గెలుపు కోసం కృషి చేసే వారందరినీ నేను ఎప్పుడూ మర్చి పోలేనని మీకు నేను మా కుటుంబం అండగా ఉంటుం దన్నారు. పార్టీలో పాత వారితో సమానంగా నూతనంగా చేరిన వారికి సుముకిత స్థానం కల్పిస్తామన్నా రు. అనం తరం కామసముద్రం అంబేద్కర్ నగర్, మాదిగ వాడ, కామసముద్రం గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో బిజెపికడప జిల్లా మోర్చా అధ్య క్షులు శ్రీరాములు, కొండూరు తిరుపాల్, ఎస్సీ సెల్ అధ్యక్షులు కాకి రుషికేశవ కువైట్ రాజశేఖర్ రెడ్డి, మద్దిక పుల్లారెడ్డి కొమ్మూరు గురు ప్రసాద్ రెడ్డి, అల్లం వెంకట సుబ్బయ్య, రామకృష్ణారెడ్డి, ఉపతి సుబ్బారెడ్డి, కొల్లు వెంకటసుబ్బారెడ్డి, పొత్తపినరసిం హ, పాతట్లూరు ఈశ్వర్ రెడ్డి, ఈటెమస్తానయ్య, బొగ్గుల పోతిరెడ్డి సుబ్బారెడ్డి, చెం చు రెడ్డి రాజారెడ్డి, చిలిపి కృష్ణారెడ్డి రాధాకృష్ణారెడ్డి నాయకులు పాల్గొన్నారు

ప్రపంచ మలేరియా దినోత్సవం

విశాలాంధ్ర -కడప : మలేరియా డే ఖాజీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ని ఖాజీపేట సచివాలయం 2 లో మలేరియా ర్యాలీ వైద్య అధికారి డాక్టర్ ముబీన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో డాక్టర్ ముబీన్ మాట్లాడుతూ మలేరియా జ్వరానికి మూలం ప్లాస్మోడియం అనే పరాన్నజీవి ఇది దోమలు లో ముఖ్యంగా ఆడ అనఫిలస్ దోమల ద్వారా ఒకరి నుంచి మరొకరికి వ్యాపిస్తుంది. దోమలకు తమ గుడ్లను వృద్ధి చేసుకోవటా నికి రక్తం కావాలి. అందుకే మనుషు లను కడతాయి .అప్పటికే మలేరియా తో బాధపడుతున్నా వ్యక్తికి దోమ కూటిందనుకోండి దానికీ పరాన్నా జీవి సోకుతుంది. ఆ దోమ మరొకరిని కుట్టినపుడు లాలాజలం ద్వారా వ్యక్తి రక్తంలోకి పరాన్న జీవి ప్రవేసిస్తుంది. ఇది కాలేయంలోకి చేరుకొని పరిపక్వమై వృద్ధి చెందుతుంది. కాలేయ కణాలను ఇన్ఫెక్షన్ గురిచేస్తుం ది.ఆ కణాలు విచ్చిన్నం కావడం వల్ల పరాన్నజీవులు రక్తంలోకి తరువాత ఎర్ర రక్తకణాలు చేరుకుంటాయి .ఇన్ఫెక్షన్ కలుగజేస్తాయి ఈలాంటి వ్యక్తులను దోమలు కుట్టటం అవి మరొకరిని కుట్టడం వారిలో ఇన్ఫెక్షన్ కలుగజేయడం. ఇలా ఒక లైఫ్ సైకిల్ కొనసాగుతూ వస్తూం టుంది. ఈ కార్యక్ర మంలో ఆరోగ్య విస్తరణ అధి కారి బి.నాగ భూషణం మాట్లా డుతూ మలేరియా కార కాలు నాలుగు రకాలు 1) ప్లాసోమోడి యం పాల్సి పారం 2) వైవాక్స్,3)ఒవేలే 4)ప్లాసోడియం మలేరియా. ఒకేసారి రెండు మూడు రకాల దాడీ చేస్తుం డడం కనిపించడం దీన్ని మిశ్రమ ఇన్ఫెక్షన్ అంటారు. అని తెలియజేసారు. 1880 లావెరాన్ మలేరియా పరాన్నజీవి కనుగొన్నడు తెలియజేసారు. రోనాల్డ్ రోస్ మలేరియా మీద నోబెల్ బహుమతి ప్రకటిచ్చారు.

ర్యాపిడ్ డయాగ్నోస్టిక్ టెస్ట్, చికిత్స : క్లోరోక్ న్, ప్రైమాక్విన్, ప్రపంచం మలేరియా దినోత్సవం 2007 ఏర్పాటు చేసారు అని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్. బి. నరసింహారెడ్డిఆశ నోడల్ ఆఫీసర్. ఈ. అరుణ కుమారి. ఏ. శోభన్ బాబు,. హెచ్ ఎస్ బి. కృష్ణ ప్రియా. ఏఎన్ఎంలు, హెల్త్ అసిస్టెంట్స్, ఆశలు పాల్గొన్నారు.

విజయానికి కృషిచేయాలి

(మొదటి పేజీ తరువాయి) ఆధ్యాత్మికతకు కొలువు అయిన కడప నెల నీడ అభివృద్ధికి ఆదరణకు దూరమై రాక్షస పాలనకు హత్య రాజకీయాలకు వేదిక మారిందని ఆయన అన్నారు. ఆంధ్రప్రదేశ్లో రాజధాని లేకుండా చేశారన్నారు. యువతకు ఉపాధి లేదు, మౌలిక వసతులు లేకుండా చేశారన్నారు. కాంగ్రెస్ గ్యారంటీలు పరంగా రైతు రుణమాఫీ రెండు లక్షల వరకు, రైతు పెట్టుబడి మీద 50% లాభంతో మద్దతు ధర, ప్రత్యేక హోదా 10 సంవత్సరాలు గ్యారెంటీ, ఇల్లు లేని వారికి ఐదు లక్షలతో ఇల్లు, ఉచిత విద్య, వృద్ధులకు, వితంతు వులకు 4000 పెన్షన్, వికలాంగులకు 6000 పెన్షన్, ఉపాధి హామీ కూలీలకు రోజు కనీసం రూ.400 వేతనం, మొదటి సంవత్సరం కేంద్రం ద్వారా 30 లక్షలు, రాష్ట్రం ద్వారా 2.25 లక్షల ఉద్యోగాలు మొదలగు హామీలు కాంగ్రెస్ మానస పుత్రికలన్నారు. పిసిసి మీడియా చైర్మన్ తులసి రెడ్డి మాట్లాడుతూ వైయస్ షర్మిల రెడ్డి కడప పార్లమెంట్ నుండి మూడు లక్షల మెజార్టీతో గెలవబోతుందన్నారు. ఈ సమావేశంలో సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు విష్ణు ప్రితమ్ రెడ్డి, పిట్ట రామిరెడ్డి కంది వెంకట రమణారెడ్డి బైరి శ్రీనివాసరెడ్డి చింతల భరత్ రెడ్డి ఆయుబ్ ఖాన్, తిరుమల శెట్టి వేమయ్య, బాలం సుబ్బరాయుడు, చెప్పలి, పుల్లయ్య, వెన్నపూస మధు రెడ్డి, సంగటి చిన్న సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

..ఇంటికి పంపాలి

(మొదటి పేజీ తరువాయి) చేశారు. విద్యుత్ ఆర్టీసీ చార్జీలు, పెట్రోల్, డీజిల్, గ్యాస్, నిత్యావసర వస్తువుల ధరలు పెంచి ప్రజలను నిలువు దోపిడి చేశారని నిప్పులు చెరిగారు.పాపాల పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తనయుడు మిథున్ రెడ్డి ఆటలు కూటమి ముందు సాగవ్ హెచ్చరించారు.వైసిపి ని భూస్థాపితం చేసేవరకు నిద్రపోమన్నారు. జగన్ సింగిల్ గా వస్తున్నా అంటున్నారు, కానీ అవినీతి డబ్బుతో, బందిపోట్ల అండతో వస్తున్నారని విరుచుకుపడ్డారు.2009 లో తండ్రి చనిపోతే శవాన్ని అడ్డంపెట్టుకుని ముఖ్యమంత్రి పదవి కోసం సంతకాలు చేసిన నీచుడు అని తీవ్రంగా విమర్శిం చాడు. 2019 లో బాబాయ్ హత్య డ్రామా తో వచ్చారు.ఈ సారి గులకరాయి నాట కమాడుతున్నారు.సైకో జగన్ ను ప్రజలు నమ్మడం లేదన్నారు.కూటమి అభ్యర్థులు రాజంపేట పార్లమెంట్ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి కమలం గుర్తుపై, రైల్వేకోడూ రు నియోజకవర్గ అసెంబ్లీ జనసేనపార్టీ అభ్యర్థి అరవ శ్రీధర్ గ్లాస్ గుర్తుపైన ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించి ప్రగతికి బాటలు వేయాలని కోరారు. పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో వైసిపి అరాచక పాలనను అంతమొందించడమే కూటమి లక్ష్యం అన్నారు.టిడిపి నియోజ క వర్గ ఇన్చార్జి ముక్కారూపానందరెడ్డి, రాష్ట్ర కార్య నిర్వ హణ కార్యదర్శి కస్తూరి విశ్వనాథ నాయు డు, సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్సీ బత్యాల చంగల్ రాయులు, రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహ న్ రాజు, కడప జిల్లా అధ్యక్షులు శ్రీనివాసు లు రెడ్డి, మాచినేని విశ్వేశ్వరనాయుడు, పంతగాని నరసింహ ప్రసాద్, జనసేనపార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర,ముక్కా సాయివికాస్ రెడ్డి,ముక్కా వరలక్ష్మి,బత్తిన వేణుగోపాల్ రెడ్డి, బిజెపి నియోజకవర్గ ఇన్చార్జి గద్దం చంగల్ రాజు టిడిపి జనసేన బిజెపి నాయ కులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

రైతు రాజ్యం కాంగ్రెస్‌తోనే సాధ్యం: తులసి రెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లె: రైతు రాజ్యం కాంగ్రెస్‌తోనే సాధ్యమని పీసీసీ మీడియా చైర్మన్ తులసిరెడ్డి అన్నారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ కేంద్రం లోని బిజెపి,రాష్ట్రం లోని వైకాపా ప్రభుత్వాల రైతు వ్యతిరేక విధానాల వల్ల రాష్ట్రంలో రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోయి ఆత్మ హత్యలు చేసుకుంటున్నారన్నారు. కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించమని అడిగినందుకు మోదీ ప్రభుత్వం రైతుల మీద కాల్పులు జరిపించిందన్నారు. జగన్ ప్రభుత్వంలో డ్రిప్ ఇరిగేషన్ మూలన పడిందని, .సున్నా వడ్డీ పథకానికి సున్నం పెట్టింది.పావలా వడ్డీ పథకానికి పాడే కట్టింద న్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే 2 లక్షల రూపా యల వరకు వ్యవసాయ రుణాలు మాఫీ చేస్తుంది.వ్యవ సాయ పరికరాల మీద జియస్‌టీ తొలగిస్తుం దని తెలిపారు. హస్తం గుర్తుకు ఓటేయండి.కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ఆయన కోరారు.

జనసంద్రమైన పులివెందుల

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణం గురువారం జన సంద్ర మైంది. ముఖ్యమంత్రి జగన్ నామినేషన్ సందర్భంగా స్థానిక సిఎస్ఐ చర్చి మైదానంలో బహిరంగ ఏర్పాటు చేశారు. ఈ బహిరంగ సభకు పులివెందుల నియోజకవర్గంలోని దాదాపు అన్ని మండలాల నుంచి పెద్ద ఎత్తున వైసీపీ శ్రేణులు తరలి వచ్చారు. ఎటు చూసినా వైసీపీ జెండాలే కనిపించాయి. వైఎస్ జగన్ అంటూ ఆ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. పులివెందుల పట్టణంలోని వైసీపీ కౌన్సిలర్లు, జెసిఎస్ కన్వీర్లు, డైరెక్టర్ల ఆధ్వర్యంలో బహిరంగ సభకు జనసమీకరణలో సఫలీకృతులయ్యారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీస్ యంత్రాంగం గట్టి బందోబస్తు ఏర్పాటు చేసింది.

కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి: తులసిరెడ్డి

విశాలాంధ్ర-తొండూరు: రాబోవు ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని పీసీసీ మీడియా చైర్మన్ తులసిరెడ్డి విజ్ఞప్తిచేశారు. తొండూరు మండలం సంతకొవ్వూరు గ్రామంలో గురువారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌కు అపద్దాలు చెప్పడం ఓ సరదా అన్నారు. నోటికి వచ్చేవన్నీ శుద్ధ అపద్ధాలేనన్నారు. రాష్ట్రంలో విద్యుత్, బస్సు, పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ సిలెండరు ధరలు విపరీతంగా పెరిగాయన్నారు. అలాగే రహదారులు నరకయాతన చూపిస్తున్నాయన్నారు. నకిలీ మద్యంతో సామాన్యుల ఆరోగ్యాలు దెబ్బతిన్నాయన్నారు. మద్యానికి అలవాటు పడిన ఎంతో మంది మద్యం ప్రియులు జగన్ మద్యం సేవించి పరలోకగతులయ్యారని తెలిపారు. ఈ ఐదేళ్ల పాలనలో జగన్ చేసింది అభివృద్ధి శూన్యమన్నారు. మోసపూరిత వాగ్దానాలతో మరోసారి అధికారం చేజిక్కించుకునేందుకు తెగతాపత్రయపడుతున్నా రని ఎద్దేవా చేశారు. కానీ అలాంటి పప్పులు ఉడకవన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే అన్ని రకాల సమస్యలకు పరిష్కారం లభిస్తుందని తెలిపారు. మే 13వ తేదీన జరిగే సార్వత్రిక ఎన్నికల్లో పులివెందుల అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థి ధ్రువ కుమార్‌రెడ్డి, కడప లోక్‌సభ అభ్యర్థి వైఎస్ షర్మిలారెడ్డిల హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో అసెంబ్లీ అభ్యర్థి ధ్రువకుమార్‌రెడ్డి, వివేకా కుమార్తె డాక్టర్ సునితారెడ్డిలు పాల్గొన్నారు.

సీఎం జగన్‌ను ఓడించడమే తమ ధ్యేయం

జైభీమ్‌రావుపార్టీ అధ్యక్షులు జడ శ్రావణ్‌కుమార్

విశాలాంధ్ర-పులివెందుల: ముఖ్యమంత్రి జగన్‌ను ఓడించడమే తమ పార్టీ ధ్యేయమని జైభీమ్‌పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జడ శ్రావణ్‌కుమార్ అన్నారు. మాజీ మంత్రి వివేకా హత్య కేసులో అప్రూవర్‌గా మారిన దస్తగిరి నామినేషన్ కార్యక్రమానికి గురువారం ఆయన పులివెందులకు విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలన సాగిస్తున్న వైసీపీని ఓడిస్తామన్నారు. అలజడి సృష్టిస్తున్న వైసీపీ ప్రభుత్వాన్ని ఇంటికి పంపడమే తమ ప్రధాన కర్తవ్యమన్నారు. ముఖ్యమంత్రి పులివెందులలో గురువారం నిర్వహించిన బహిరంగ సభలో మాట్లాడిన మాటలు అన్ని అవాస్తవాలన్నారు. వైయస్ వివేకానంద రెడ్డి హత్య కేసును ప్రతిపక్ష నేతగా జగన్మోహన్ రెడ్డి సిబిఐతో ఎంక్వయిరీ విచారణ చేపట్టాలని అన్న మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు. చిన్నాన్న హత్య కేసును ఉపయోగించుకొని అధికారంలోకి వచ్చింది వాస్తవ కాదా అని కూడా ఆయన ప్రశ్నించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 11 నెలల పాటు వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసును ఎందుకు చేధించలేకపోయారో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. 11 నెలల పాటు పోలీసు వ్యవస్థ నీ ఆధీనంలో ఉందని అనంతరం ముఖ్యమంత్రి సిబిఐ పిటిషన్‌ను ఎందుకు ఉప ఉపసంహరించుకున్నావో ముఖ్యంగా పులివెందుల ప్రాంత ప్రజలకు తెలియచేయాలన్నారు. కడప ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డిని రక్షించడానికి బిజెపితో కుమ్మక్కై సిబిఐ కి అడుగడుగునా ఆటంకాలు సృష్టిస్తూ, వారిపైనే కేసులు పెట్టిన విషయం నీకు తెలియదా అన్నారు. మా పార్టీ ఆధ్వర్యంలో 162 అసెంబ్లీ స్థానాలు, 17 పార్లమెంట్ స్థానాలకు పోటీ చేస్తున్నామని, పార్టీ పోటీ చేయడం వల్లే 50 మంది వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థులు ఓడిపోతున్నారని ఆయన జోష్యం చెప్పారు ముఖ్యమంత్రి వెంటనే తమ పదవికి రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పులివెందులను ఎంతో అభివృద్ధి చేశానని పదేపదే చెప్తున్న ముఖ్యమంత్రి ఎక్కడ అభివృద్ధి చేశారో చెప్పాలన్నారు. జగన్ అరాచక పాలన పట్ల ప్రజలు కూడా విసుగు చెందారన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజలు మార్పు కోరుకుంటున్నారని తెలిపారు. ఇలాంటి స్థితిలో జగన్ ఇంటికి వెళ్లడం ఖాయమన్నారు.

కేఓఆర్ఎం కాలేజీలో ఘనంగా మోక్ పాలీసెట్ 2024

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరంలోని స్థానిక కేఓఆర్ఎం కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్‌లో ఘనంగా మోక్ పాలీ సెట్ 2024 నిర్వహించారు. ఈ మోక్ పాలీసెట్ పరీక్షకు 254 మంది విద్యార్థినీ విద్యార్థులు కడప మరియు చుట్టుపక్కల ప్రాంతాల నుండి హాజరయ్యా రు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కళాశాల కరెస్పాండెంట్ శ్రీమతి స లిఖిత రెడ్డి గారు విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశిస్తూ రానున్న శాస్త్ర మరియు సాంకేతిక మార్పులకు అనుగుణంగా విద్యార్థినీ విద్యార్థులు తమ విషయ మరియు నైపుణ్య అభివృద్ధిని పెంచుకోవాలని, మార్పులకు అనుగుణంగా అర్హత కలిగిన ఉపాధ్యాయులు, తాజా కంప్యూటర్, ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రికల్ మరియు కమ్యూనికేషన్ లేబొరేటరీలు, సంపూర్ణ వ్యక్తిత్వ అభివృద్ధి మరియు ఇతర వనరులు తమ కాలేజీలో ఉన్నా యని తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపల్ శ్రీమతి జి లావణ్య డిప్లొమా నందు కంప్యూటర్ సైన్స్, ఎలక్ట్రికల్ అండ్ కమ్యూనికేషన్, ఎలక్ట్రికల్ ఎలక్ట్రానిక్, ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్ మెషిన్ లెర్నింగ్ మరియు సివిల్ కోర్సులు నిర్వహించడం జరుగుతుందని తెలియజేసారు. కార్యక్రమం లో పాల్గొన్న పేరెంట్స్ మరియు విద్యార్థినీ విద్యార్థులు ఈ పరీక్ష వ్రాయడం వలన తమకు స్టేట్ బోర్డ్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ 27-04-2024 న నిర్వహించే పాలీసెట్ ఎంట్రన్స్ 2024 పరీక్ష విధానముపై పూర్తి అవగాహన పొందామని ఆనందాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో విభాగ అధిపతులు మరియు ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

టీడీపీని ఓడించడానికి ప్రజలు సిద్ధం

ఛైర్‌పర్సన్ విజయలక్ష్మి, ఎంపిపి సావిత్రి

విశాలాంధ్ర -మైలవరం : రానున్న ఎన్నికలలో టీడీపీ ని ఓడించి మళ్ళీ ప్రతిపక్షం లో ఉంచడానికి ప్రజలు సిద్ధంగా వున్నారని రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ (లేపాక్షి) చైర్ పర్సన్ బడిగించల విజయలక్ష్మి బిసి నేత బడిగించల చంద్రమౌళి, ఎంపిపి సావిత్రి, చెర్రెడ్డి చెన్నకేశవ రెడ్డి అన్నారు.గురువారం ఉదయం మండల పరిధి లోని పొన్నంపల్లి, గంగులనారాయణ పల్లె గ్రామాలలో వైఎస్ ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలతో కలసి ఎన్నికల ప్రచారం లో పాల్గొన్నారు. ఈసందర్భంగా నేతలు విజయలక్ష్మి, సావిత్రి, చంద్రమౌళి, చెన్నకేశవ రెడ్డి, మహేశ్వరరెడ్డి, డా. ఆగస్టీన్ రాజు మాట్లాడుతూ జన హృదయనేత, పేద ప్రజలకు నవరత్నాలు అందించి పేదల పక్షపాతిగా నిలిచిన మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఈ రాష్ట్రానికి మరోమారు ముఖ్యమంత్రి గా చేసుకొనేందుకు మీ అందరి ఆశీర్వాదం కావాలని ప్రజల ను అభ్యర్థించారు. సీఎం జగన్ తోనే సంక్షేమ పథకాలు అమలు సాధ్య పడు తుందని పేర్కొనా రు. కావున ప్రతి ఒక్కరు ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి వేయించి కడప పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేయుచున్న వైఎస్ అవినాష్ రెడ్డి ,జమ్మలమడుగు శాసనసభ్యులు గా పోటిచేయుచున్న డాక్టర్ మూలే సుధీర్ రెడ్డి కి ఫ్యాన్ గుర్తు కు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నేతలు మహేశ్వర్ రెడ్డి,చంద్రశేఖర్ రెడ్డి,గురివి రెడ్డి,ప్రముఖ డాక్టర్ అగస్టిన్ రాజు, ఎంపిపి సావిత్రి,,చెన్నకేశవ రెడ్డి, జడ్పీటీసీ మహా లక్ష్మి, రామాంజనేయ యాదవ్, జగదీశ్వర్ రెడ్డి, వినయ్ కుమార్, రామసుబ్బారెడ్డి, మోహన్ రెడ్డి,బాల కొండయ్య, వెంకట రాముడు, పలువురు వైఎస్ఆర్సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారంలో విజయ జ్యోతి

విశాలాంధ్ర-అట్లూరు : మండలంలోని అట్లూరు క్రాసు, వేములూరు, కొనరాజు పల్లె, ముత్తుకూరు, మాడపూర్, మన్యం వారి పల్లె, తంబళ్ల గొంది గ్రామాలలో విస్తృతంగా పర్యటించి కాంగ్రెస్ పార్టీకి హస్తం గుర్తుకు ఎమ్మెల్యేకు విజయ జ్యోతి అనే నాకు ఎంపీకి వైఎస్ షర్మిల రెడ్డికి ఒకసారి హస్తం గుర్తుకు ఓటు వేసి మమ్మల్ని గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రానికి ప్రత్యేక హోదా కల్పిస్తుంది అన్నారు రైతులకు రెండు లక్షల రుణమాఫీ, ఇండ్లు లేని వారికి 5 లక్షలతో ఇందిరమ్మ ఇల్లు ఇస్తుందన్నా రు. ప్రతి మహిళకు 8333 ఇస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో బండి జకరయ్య, పగడాల నరసింహ, సుధా కర్ రెడ్డి, రఘు రామిరెడ్డి, గంగయ్య, వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.

ప్రాంగణ ఎంపికలలో సత్తా చాటిన కందుల విద్యా సంస్థల విద్యార్థులు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కే.ఎస్.ఆర్.ఎం మేనేజ్మెంట్ స్టడీస్ మరియు కే.ఎల్.ఎం మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో ఎం.బి.ఎ చివరి సంవత్సరం చదువుతూ 2024 లో ఉత్తీర్ణులు అయ్యే విద్యార్థులు ప్రాంగణ ఎంపికలలో ప్రతిభ చాటారని కళాశాల యాజమాన్యం తెలిపారు. ప్రముఖ బహుళ జాతీయ సంస్థ అయిన పే.టీ.ఎం (బెంగళూరు) కంపెనీ వారు బుధవారం (24.04.2024) వ తేదీన నిర్వహించిన ఈ ప్రాంగణ ఎంపికలలో కే.ఎస్.ఆర్.ఎం మేనేజ్మెంట్ స్టడీస్ నుండి 6 మంది విద్యార్థులు, కే.ఎల్.ఎం మహిళా కళాశాల నుండి ముగ్గురు విద్యార్థినిలు "కస్టమర్ సక్సెస్ మేనేజర్" విధులకు ఎంపికయ్యారని కంపెనీ హెచ్.ఆర్ శ్రీ సీ దేవ ప్రసాద్ గారు తెలియజేశారు. ఎంపికైన అయిన వారికి వార్షిక వేతనం ?4 లక్షలు వుంటుందని తెలుపుతూ ఎం.బి.ఎ ఉత్తీర్ణులైన వారు కంపెనీలో మే నెలలో రిపోర్ట్ చేయాలని తెలియజేసారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్, ట్రెజరర్ శ్రీమతి కందుల రాజేశ్వరమ్మ గారు, వైస్ చైర్మన్ శ్రీ కందుల మదన్ మోహన్ రెడ్డి గారు, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి (నాని), అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ శ్రీ పి. ప్రేమ్ కుమార్ గారు, అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.నాగమణి గారు, కే.ఎల్.ఎం మహిళా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వి.రత్నమ్మ గారు,కళాశాల సీనియర్ ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ శ్రీ. ఆర్.నాగరాజు గారు,ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ విభాగ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.